


8వ పేజీలో...

## ప్రజలకు ఉపయోగపడే మొక్కలనే నాటాలి

- పోడు వ్యవసాయానికి విద్యుత్ లైన్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి
- విద్యార్థులకు పాఠశాల నుండే ప్రకృతి పట్ల అవగాహన కల్పించాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

బుధవారం 19, మార్చి 2025 16 పేజీలు







# 247 గ్రామ పంచాయతీలు

## బీసీలకు అదనంగా..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 481 గ్రామ పంచాయితీలు, 4232 గ్రామ పంచాయితీలకు వార్డు మెంబర్లు ఉన్నాయి. జెడ్పిటిసిలు 21 ఉన్నాయి. అయితే ఈ ప్రాంతం సీట్టింగ్ ఏరియా కావడంతో 90శాతం స్ధానాలు ఎస్టీలకు కేటాయిస్తారు. మిగిలిన 10శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలు చేస్తారు. బిసి రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో జనరల్ స్దానాలకు పోటి పడుతున్న వారు సంఖ్య గణనీయంగా తగ్గనుంది. పెంచిన రిజర్వేషన్లు ప్రకారం ఆయా రాజకీయ పార్టీలు అన్ని స్థానాలకు బిసి అభ్యర్ధులను ఎంపిక చేయాల్సి ఉంది.తమ గ్రామాలు జనరల్ కేటగిరిలో కేటాయిస్తారనే ఆలోచనతో ఇటీవల జరిగిన సంక్రాంతి ఉత్సవాల్లో గాని, గత రెండేళ్ల నుంచి ఆశావాహులు ఓటర్లను మచ్చిక చేసే పనిచేశారు. పండగ సందర్భంగా ఎప్పుడు లేని విధంగా ఉత్సవాల్లో పాల్గొనడం కులాల వారీగా విందులు చేసుకునేందుకు ఆర్ధిక సహాయం అందించేవారు.

**పెరిగిన బిసి రిజర్వేషన్లు దక్కనున్న 2263 వార్డులు, 289 ఎంపిటిసిలు, 8 జెడ్పిటిసిలు**

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త :** అనుకున్నట్లుగానే జరిగింది... రాష్ట్ర ప్రభుత్వం 23 శాతం ఉన్న బిసి రిజర్వేషన్లను 42శాతానికి పెంచి దానికి చట్టబద్ధత కల్పించింది. దీంతో బిసి కులాలకు చట్ట సభల్లో స్థానిక సంస్థల్లో గతంలో ఉన్న 23శాతం నుంచి 42శాతానికి పెరగడంతో 19శాతం అధికంగా సీట్లు పొందనున్నారు. ఖమ్మం జిల్లాలో 589 గ్రామ పంచాయతీలు, 5389 వార్డులు ఉన్నాయి. అలాగే ఎంపిటిసి స్థానాలు 289 ఉన్నాయి. వీటిలో బిసిలకు గ్రామ పంచాయతీలు 247, వార్డులు 2263, 289 ఎంపిటిసి స్థానాలకు గాను 121 దక్కనున్నాయి. జెడ్పిటిసిలు 20 ఉండగా వాటిలో 8 రిజర్వు కానున్నాయి. దీంతో స్థానిక సంస్థల్లో బిసిల సంఖ్య ఈసారి గణనీయంగా పెరగనుంది.

2వ పేజీలో...





# అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

**రెండు రాష్ట్రాల్లో 43 కేసులు**

**సత్తుపల్లి మార్చి 18 ప్రభాతవార్త**

జల్సాలు కు అలవాటు పడి గూగుల్ మ్యాప్ ద్వారా ఇళ్లను గుర్తించిదొంగతనాలు చేస్తున్న అంతర్రాష్ట్ర దొంగ పోలీసులకు చిక్కాడు. ఇతను నుంచి మూడు లక్షల 33 వేల రూపాయల నగదు 45 లక్షలు విలువైన బంగారం వెండి వస్తువులు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**45 లక్షల విలువైన బంగారం వెండి స్వాధీనం**

**విలేకరుల సమావేశంలో సిపి సునీల్ దత్**

2వ పేజీలో...

# ప్రత్యేక కార్యాచరణతో ఉపాధి హామీ పనులు



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మండలంలో కనీసం 5 ఫామ్ పాండ్లు, 15 రేయిన్ హార్వెస్టింగ్ పిట్ లను నిర్మించాలి
- గ్రామాలలో సామాజిక ఇంకుడు గుంతలు, డ్రెయిన్ నిర్మాణానికి చర్యలు
- ఉపాధి హామీ పనులపై సమీక్షించిన కలెక్టర్

**ఖమ్మం, మార్చి 18, ప్రభాతవార్త:** రాబోయే 10 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణతో ఉపాధి హామీ పనులను జిల్లాలో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఉపాధి హామీ పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

16 లో..

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి**

**ఓటరు జాబితా సవరణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం**

9 లో..



# బిసిలకు అదనంగా 247 గ్రామ పంచాయతీలు

(మొదటి పేజీ తరువాయి..)

గత రెండేళ్లుగా ఆయా స్థానాలను ఆశించి కట్ చేసిన అభ్యర్థుల్లో ఆనందం కనిపించడం లేదు. ప్రధానంగా జిల్లాలో గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రెండు పార్లమెంట్ స్థానాలను ఉమ్మడి జిల్లాలోని 9 అసెంబ్లీ స్థానాలను గెలిపించుకొని అజయేంగా నిలిచింది. భద్రాద్రి జిల్లాలోని భద్రాచలం నుంచి బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో ఈ జిల్లాలో బీఆర్ఎస్కు ఆ స్థానం లేకుండా పోయింది. కూటమిలో ఉన్న సిపిఐ కొత్తగూడెం స్థానాన్ని నిలబెట్టుకుంది. ఎన్నికల అనంతరం జరిగిన పరిణామాలతో బీఆర్ఎస్ పార్టీ నేతలు ప్రజల్లో కనిపించకుండాపోయారు. ఇంకా అసెంబ్లీ పార్లమెంట్కు నాలుగేండ్ల సమయం ఉన్నందున ఇప్పుడే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులను తమ తరుపున నిలబెడితే జేబులు గుల్ల అయిపోతాయనే ఆందోళనలో ఎమ్మెల్యేలు, ఎంపీ స్థానాలు ఓడిపోయిన నేతలు ఉన్నారు. దీంతో వాళ్ల ఆశలు ఈ ఎన్నికలకు దూరంగా ఉండటం వల్ల ఖర్చులు పెరుగుతాయనే ఆలోచనతో వారు ఉన్నట్లు తెలుస్తోంది. ఇది ఇలా ఉండగా జిల్లాలో కాంగ్రెస్ పార్టీ జోష్మీద ఉంది. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన సిద్ధంగా ఉన్నామని జిల్లాకు చెందిన మంత్రులు ప్రకటించడమే కాక విస్తృతంగా తిరుగుతూ తమ అభ్యర్థులను పోటిలో దింపే పనిలో ఉన్నారు. స్థానిక ఎన్నికల షెడ్యూలు ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుతో పాటు ప్రజల్లోకి వాటిని బలంగా తీసుకువెళ్లిన తర్వాతనే ఎన్నికల తేది ప్రకటించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే గ్రామాల్లో రిజర్వేషన్లు పెరిగిన నేపధ్యంలో కాంగ్రెస్ తరపున పోటీ చేసేవారి సంఖ్య పెరగడంతో గట్టి పోటీ ఉండే అవకాశం ఉంది. అదే సందర్భంలో బీఆర్ఎస్ నుంచి పోటి చేసే అభ్యర్థులే కనిపించడం లేదు. ఒక వేళ పోటీలో నిలబడ్డ నామమాత్రంగానే నియమించే అవకాశం ఉంది. బిసి రిజర్వేషన్లతో పాటు ఎస్సీ వర్గీకరణ, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలను కాంగ్రెస్ ఓటర్ల ముందు ఉంచి ఓట్లు అడిగే అవకాశం ఉంది. అదే సందర్భంలో బీఆర్ఎస్ కూడా కాంగ్రెస్ వైఫల్యాలను ఎత్తి చూపుతూ పార్టీ బలంగా ఉన్న చోట గట్టి అభ్యర్థులను ఉమ్మడి జిల్లాలో నియమించేందుకు ప్రయత్నాలు చేస్తుంది.



## రియల్ ఎస్టేట్ దందా

### ముగ్గురు మహా మోసగాళ్లు

### అమాయకుల నుండి లక్షల రూపాయలు దోపిడి

### తప్పుడు డాక్యుమెంట్లు సృష్టికర్తలపై కేసు నమోదు

### జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్

క్రైమ్ ఖమ్మం మార్చి 18, ప్రభాతవార్త :

అమాయక ప్రజలను నమ్మించి నట్టేట ముంచుతున్నారు, ఒక ప్లాటు మరొక అప్పగిస్తూ డబుల్ రిజిస్ట్రేషన్ పేరుతో అక్రమాలకు పాల్పడ్డారు, భూములు ప్లాట్లు లక్ష్యంగా మోసగాళ్లకు కొనసాగుతూనే ఉంది, ప్లాట్ల అభివృద్ధి పేరుతో ఫైనాన్సర్ల నుండి డబ్బు తీసుకొని రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు, తాజాగా సెంట్రల్ క్రైమ్ పోలీస్ విభాగం చేదించిన కేసు వివరాలు ఇలా ఉన్నాయి, జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మంగళవారం పత్రికలకు విడుదల చేశారు, రియల్ ఎస్టేట్ ముసుగులో మోసం చేస్తున్న ముగ్గురు పై కేసు నమోదు చేశారు, ఈ ముసుగు లో అక్రమాలకు పాల్పడుతూ అమాయకుల నుండి లక్షల రూపాయలు దోచుకున్న వారిపై ఫిర్యాదు నమోదు చేశారు, ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఖమ్మం అర్బన్ మండలం అగ్రహారం ప్రాంతానికి చెందిన సర్వేనెంబర్ 42/అ, 42/ఇఇ లను పురస్కరించుకొని సంబంధం లేని పలుప్లాట్లపై తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించారు, ఈ సందర్భంగా పలువురు విక్రయించి మోసం చేసిన మానుకొండ శ్రీనివాస్ (ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట) తల్లాపల్లి రాజగిరి (ఖమ్మం టౌన్) ఉంది చిలువేరు రవి (శ్రీనివాస్ నగర్ ఖమ్మం) ఈ ముగ్గురు వ్యక్తులు కలిసి 5 లక్షల రూపాయల వరకు మోసం చేశారు, అదేవిధంగా మరో ఇద్దరు నుండి 25 లక్షల వరకు తీసుకొని మోసగించారని ఖమ్మం పార్సి బంధం ప్రాంతానికి చెందిన వినుకొండ మరియన్న పోలీసులకు ఫిర్యాదు చేశాడు, సెంట్రల్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అనంతరం విచారణ నిర్వహించారు, ప్రధానంగా భూములు ప్లాట్లు కొనుగోలు చేసే ముందు సంబంధిత పత్రాలు సక్రమంగా ఉన్నది లేనిది క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిష్కరించుకోవాలని పోలీస్ కమిషనర్ సూచించారు, ఇటీవల కాలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం భూమి యజమానులు ప్లాట్లు అభివృద్ధి పేరుతో ఫైనాన్స్ నుండి డబ్బులు తీసుకొని ఫైనాన్సర్లకు రిజిస్ట్రేషన్ చేస్తున్నారని వివరించారు, అదే ప్లాట్లు మరొకరికి జిపిఎస్సి డబ్బులు తీసుకొని రిజిస్ట్రేషన్ చేయకుండా మోసం చేస్తున్నట్లు పలు ఫిర్యాదులు వస్తున్నాయని కమిషనర్ వివరించారు.

# అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

(మొదటి పేజీ తరువాయి..)



సత్తుపల్లి పోలీస్ స్టేషన్లో ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అంతర్ రాష్ట్ర దొంగ యొక్క వివరాలను వెల్లడించారు. ఏలూరు జిల్లా చిత్రపూరు గ్రామానికి చెందిన తిరువీధుల సురేంద్ర (35) తాపీ మేస్త్రి కాగా తొలిసారి తల్లికి చీర కొనటానికి దొంగతనం చేశాడని క్రమేపి ఇది అలవాటుగా మారి రెండు రాష్ట్రాల్లో అతనిపై 90 కేసులు నమోదయినాయని ఇటీవలే చర్లపల్లి జైలు నుంచి బెయిల్ పై విడుదలై వచ్చాడని సిపి తెలిపారు. ఇతను దొంగతనం చేయాలంటే గూగుల్ మ్యాప్ సహాయంతో ఇల్లను గుర్తించి ఇంట్లో దోసుకున్న బంగారం నగదు స్మశాన వాటికలో దాచి అక్కడే ఆశ్రమం పొందేవాడ నీ సిపి అన్నారు. రెండు రాష్ట్రాల్లో ఏడు జిల్లాల్లో 43 కేసులు ఆస్తి నేరాలకు పాల్పడ్డారని బంగారం వెండి తో పాటు వాహనాలు కూడా దొంగిలించేవాడని సిపి అన్నారు. ఈనెల 10వ తేదీన సత్తుపల్లి సమీపంలో అనుమానాస్పదంగ ఉన్నట్లు కానిస్టేబుల్ నరేష్ పట్టుకోవడానికి ప్రయత్నం చేయగా దొంగ కత్తితో దాడి చేసి పరారయ్యాడు. సత్తుపల్లి సమీపంలో కొత్తూరు వైకుంఠధామం వద్ద ఉన్నట్లు మంగళవారం విశ్వాసనీయ సమాచారం రావడంతో సీఐ టీ కిరణ్ ఆధ్వర్యంలో ఎస్సై టీ కవిత కానిస్టేబుల్ ఎం నరేష్ కుమార్ ఎం శ్రీనివాసులు సంఘటన ప్రదేశం వద్దకు వెళ్లి నిందితుడిని పట్టుకోవడం జరిగిందని సునీల్ దత్ చెప్పారు. నిందితుడు సురేంద్ర పై అటెంప్ట్ మర్డర్ కేస్ తోపాటు పీడీ యాక్ట్ కూడా నమోదు రిమాండ్కు పంపినట్లు సిపి సునీల్ దత్తు చెప్పారు. దొంగ నుంచి 45 లక్షలుసొత్తు స్వాధీనం: రెండు తెలుగు రాష్ట్రాల్లో దొంగతనానికి పాల్పడిన సురేందర్ నుంచి 45 లక్షల రూపాయలు విలువైన బంగారం వెండి స్వాధీనం చేసుకున్నట్లు వాటి వివరాలు సిపి సునీల్ దత్త వివరించారు. బంగారం 461. 18 గ్రాములు వెండి 424 గ్రాములు వీటితోపాటు మూడు లక్షల 33 వేల రూపాయల నగదు మోటారు వాహనం సెల్ ఫోను స్వాధీనం చేసుకున్నారు. గోల్డ్ హారం 33.7 గ్రాములు గోల్డ్ నెక్లెస్ 58.5 గ్రాములు బంగారు గొలుసులు ఐదు 39 గ్రాములు గోల్డ్ బ్లాక్ స్టోన్ బ్రేడ్ 24.8 గ్రాములు బంగారు సెవిరింగులు స్టూడియోస్ 33 జతలు 107.3 గ్రాములు 26 బంగారు ఉంగరాలు 99.7 గ్రాములు వారు కంకణం బంగారు మొక్క 20.6 గ్రాములు బంగారు పుస్తెలతాడు 23.9 గ్రాములు బంగారు దిద్దులో మట్టెల రెండు చేతులు 18.1 బంగారు చైల్డ్ బ్యాంగిల్స్ ఒకటి అయిదు పాయింట్ ఎనిమిది గ్రాములు బంగారు పిల్లలు ఉంగరాలు 18 పది పాయింటు ఒక గ్రాము వీటి మొత్తం బంగారం 461.18 గ్రాములు సొత్తు స్వాధీనం చేసుకోవడం జరిగిందని సిపి తెలిపారు. పోలీసులకు రివార్డులు ప్రకటించిన సిపి : అంతరాష్ట్ర దొంగను శాఖశక్యంగా పట్టుకున్నందుకు గాను ఎస్ఐ కవిత కానిస్టేబుళ్లు నరేష్, శ్రీనివాస్, లకు నగదు బహుమతులను రివార్డులను, సిఐటి కిరణ్ ఏసిపి రఘులకు సిపి సునీల్ దత్ ప్రశంసా పత్రాలను అందించారు.



# సృజనాత్మకతను అందిపుచ్చుకోవడమే విజయ రహస్యం

### ఆట్టహాసంగా కిండర్ గార్టెన్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

ఖమ్మం విద్యా విభాగం మార్చి 18, ప్రభాతవార్త:






కిండర్ గార్టెన్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు సృజనాత్మకతను అందిపుచ్చుకోవడమే విజయ రహస్యం మనికార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ గట్టినేని సురేష్ (న్యూరో సర్జన్) అన్నారు. హార్వెస్ట్ పాఠశాలలో కిండర్ గార్టెన్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఆట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ గట్టినేని సురేష్ , హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతి రెడ్డి విచ్చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చిన్న పిల్లల భవిష్యత్తును రూపొందించడంలో బాల్య విద్య ఎంతో ముఖ్యమని అన్నారు. భవిష్యత్తులో ఎన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించినా తొలి అడుగు ఎప్పటికీ మధురంగానే ఉంటుందని అన్నారు. కరస్పాండెంట్ పి.రవి మారుత్ మాట్లాడుతూ కిండర్ గార్టెన్ కార్యక్రమం 3 నుండి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లల ప్రత్యేక అవసరాలను తీర్చడానికి రూపొందించబడింది, వారి సామాజిక, భావోద్వేగ, అభిజ్ఞా శారీరక నైపుణ్యాలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెడుతున్నామని, అనుభవజ్ఞులైన అర్హత కలిగిన ఉపాధ్యాయులు సృజనాత్మకత, ఉత్సుకత, అధ్యాన ప్రేమను పెంపొందించే సురక్షి తమైన మద్దతు ఇచ్చే వాతావరణాన్ని కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆర్. పార్వతి రెడ్డి , ప్రైమరీ హెచ్. ఎం.కె. మానస ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఈ ఫైలింగ్ సర్వీసెస్లో సమస్యలను పరిష్కరించండి

### రిజిస్ట్రార్ కి వినతి పత్రం అందజేత


ఖమ్మం లీగల్, ప్రభాతవార్త




ఈ ఫైలింగ్ సర్వీసెస్ లో వున్న సమస్యలని పరిష్కరించాలని కోరుతూ , రిజిస్ట్రార్ ఆఫ్ ఐటీ కమ్ సెంట్రల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్,( జి ప్రవీణ్ కుమార్) హైకోర్టు ఆఫ్ తెలంగాణని కలసి మంగళవారం ఖమ్మం బార్ అసోసియేషన్ న్యాయవాది తాళ్లూరి దిలీప్ వినతి పత్రం అందజేశారు.సివిల్ కేసు నెంబర్ అయ్యాక స్కాన్ చెయ్యటం వల్ల న్యాయవాదులకు సులువుగా ఉంటుందని. ఆ దిశగా ఈ ఫైలింగ్ విధానంలో లో సవరణలు చెయ్యాలని కోరారు. అలాగే ఈ ఫైలింగ్ మీద నెలకు ఒకసారి అయినా అవగాహనా తరగతులు ఏర్పాటు చేయాలి కోరారు.. అందుకు రిజిస్ట్రార్ సానుకూలంగా స్పందించి సమస్యలను పరిశీలిస్తామన్నారు.

# హేమచంద్రాపురం ప్రాథమిక పాఠశాలలో మందుబాబుల వీరంగం







**లక్ష్మీదేవిపల్లి, మార్చి 18 – ప్రభాతవార్త:**

మండలంలోని హేమచంద్రాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మందుబాబులు వీరంగం సృష్టించారు. పాఠశాల తలుపులు పగలగొట్టి టేబుల్‌లోని పుస్తకాలు చిందరవందర పడేశారు. ఇటీవల కాలంలో తాగుబోతుల సమస్య తీవ్రంగా అయినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. తాగుబోతులకు పోలీసులు కౌన్సిలింగ్ ఇవ్వాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్ కళాశాలని సందర్శించిన ప్రధమ శ్రేణి న్యాయమూర్తి

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణం లోని చర్ల రోడ్ లో గల ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల ని భద్రాచలం జ్యూడిషియల్ ప్రధమశ్రేణి న్యాయమూర్తి వి. శివనాయక్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలోని పలు సమస్యలను అక్కడ విద్యార్థినులు న్యాయమూర్తి కి వివరించారు. అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలు, తరగతి గదులు, డార్మెటరీ గదులు, మంచినీటి సౌకర్యాలు పరిశీలించి, న్యాయమూర్తి బాధ్యులకు పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో మండల్ లీగల్ సర్వీసెస్ సిబ్బంది పాల్గొన్నారు.



## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్‌లు పట్టివేత

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండల పరిధిలోని తూరుబాక గ్రామ శివారులో గల గోదావరి నది వద్ద, నర్సాపురం గ్రామ శివారులో గల గోదావరి నది వద్ద అక్రమంగా ఇసుకను తోడి తరలిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు హెడ్‌కానిస్టేబుల్ కృష్ణయ్య సంఘటన ప్రదేశాలకు వెళ్ళి ట్రాక్టర్‌లను అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు సీఐ బీ.అశోక్ రెండు ట్రాక్టర్‌లు, ఇరువురు డ్రైవర్ల మీద రెండు కేసులను నమోదు చేశారు.

## డప్పుల దరువులతో ఎమ్మార్పిఎస్ నాయకుల మూడవ రోజు నిరసన

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం నందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చేపట్టిన రిలే నిరహార దీక్షలు మూడవ రోజుకు చేరారు. కొప్పుల మల్లూరు అధ్యక్షతన దీక్షలు జరగగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నియోజక వర్గ కన్వీనర్ కొప్పుల తిరుపతి మాదిగ పాల్గొని మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ అంశంపై తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అనేక సందర్భాలలో మాదిగ మరియు మాదిగ ఉపకులాల ప్రజలకు ఎస్సీ వర్గీకరణ చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని, ఎస్సీలలో ఉన్నటువంటి 59 ఉపకులాలు కూడా వారి వారి జనాభా నిష్పత్తి ప్రకారమే వర్గీకరణ కోరుకుంటున్నారని,ప్రస్తుతం జరుగుతున్న ప్రత్యేక అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి శాస్త్రీయంగా భవిష్యత్ లో ఎలాంటి సవరణలు చేయడానికి వీళ్ళేకుండా పగడ్బందీగా ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్జర్ల లక్ష్మణ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలి

**చర్ల, ప్రభాతవార్త :**

చర్ల మండలంలో అన్ని గ్రామాలకు మంచినీటి ఎద్దడి లేకుండా అధికారులు సమస్య పరిష్కరించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద చర్ల మండల కార్యదర్శి పాలెం సుక్కయ్య డిమాండ్ చేశారు. చర్ల మండలంలో ఆదివాసి గ్రామాలలో కందిపాడు, ఆర్. కొత్తగూడెం, వెంకట చెరువు, చీమలపాడు సుందరయ్య కాలనీ, ఎస్సీ కాలనీ మరెన్నో గ్రామాలకు ఎదురవుతోందని, ఎండాకాలంలో మంచినీళ్ల లేకుంటే ఇల్లు గడవని పరిస్థితి నెలకొందని, మిషన్ భగీరథ నీళ్ల, పైపులైన్ల రిపేరు, చేసి ట్యాంకులు రిపేరు చేసి మంచినీళ్లు అందించవలసిన అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చినప్పటికీ అధికార యంత్రం ఇప్పటివరకు కదిలిక లేని పరిస్థితి దాపురించిందని, ఇప్పటికైనా అధికారుల నిర్లక్ష్యాన్ని వీడి ప్రజలందరికీ మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుశీల, ముత్యాలక్క, బెల్లంకొండ సమ్మయ్య, కల్లూరి రాజశేఖర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# నేరాలు-దారుణాలు

## హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు..

### - జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి శ్రీనివాస్

**సత్తుపల్లి మార్చి 18 (ప్రభాతవార్త :**



వ్యక్తిని గొడ్డలితో దారుణంగా నరికి చంపిన కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ సత్తుపల్లి 6వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎం.శ్రీనివాస్ మంగళవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. పాత కక్షల నేపథ్యంలో 19. మార్చి .2023న కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన పాటిబండ్ల శ్రీనివాసరావు ను అదే గ్రామానికి చెందిన అతడి బంధువు పాటిబండ్ల శివ చెన్నూరు రంగాపురం రోడ్డుపై కత్తితో దారుణంగా నరికి చంపాడని మృతుడి భార్య కృష్ణమ్మ కల్లూరు ఠాణాలో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ప్రధాన నిందితుడు శివతోపాటు అతడి తల్లి రమాదేవి, తండ్రి అర్జునరావు, నూతలపాటి నారాయణరావు, పస్తం రంగారావు మొత్తం ఐదుగురు నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు పూర్వపరాలు, సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం ఎ1 శివ, ఎ5 రంగారవులపై నేరం రుజువు కావడంతో పై విధంగా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ అబ్దుల్ బాషా వాదించగా ఐవోలుగా అప్పటి సీఐ హనోక్ ఎస్సై రఘు సిడిఓ మల్లికార్జునరావు సహకరించారు. వీరిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మంగళవారం అభినందించి సత్కరించారు.

## సీతారామ ప్రాజెక్టు నీళ్ళు ముందుగా భద్రాద్రి జిల్లాకు ఇవ్వాలి

**సారపాక, ప్రభాతవార్త :**



ఇతర జిల్లాలకు తరలిస్తున్న సీతారాం ప్రాజెక్టు నీళ్ల బూర్గంపాడు మండలంలో రైతులకు సీతారాం ప్రాజెక్టు ద్వారా చెరువులు కుంటలు ఎత్తు పోతల లిఫ్టు ద్వారా పంట పొలాలకు నీళ్లు ఇచ్చిన తర్వాతే ఇతర జిల్లాలకు తరలించాలని సిపిఎం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బూర్గంపాడు సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం సారపాక కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా మచ్చా మాట్లాడుతూ..బూర్గంపాడు మండలంలో వేల ఎకరాలు రైతులు వరి, పత్తి, మిర్చి, ఇతర వాణిజ్య పంటలు పండిస్తున్నారని, కావున రైతులకు నీటి ఎద్దడి ఉండకుండా సౌకర్యం కల్పింఆచలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి నర్సారెడ్డి, మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు పాండవుల రామనాథం, భయ్యా రాము, కనకం వెంకటేశ్వర్లు, ఎస్కే అబీదా, రాయల వెంకటేశ్వర్లు, గుంటక కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సంఘటితంగా పోరాడితే బీసీల రాజ్యాధికారం సాధ్యమే

-అసెంబ్లీలో బీసీ బిల్లు ప్రవేశపెట్టడం పట్ల బీసీ ఐక్యవేదిక హర్షం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



సంఘటితంగా పోరాడితే బీసీల రాజ్యాధికారం సాధ్యమేనని బీసీ ఐక్యవేదిక భద్రాచలం అధ్యక్షుడు బొలిశెట్టి రంగారావు అన్నారు. అసెంబ్లీలో బీసీ బిల్లు ప్రవేశపెట్టడం పట్ల బీసీ ఐక్యవేదిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ ... బీసీ ఐక్య వేదిక నాయకులు గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాడిన ఫలితంగా అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 42 శాతం రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టారని, బిల్లు ప్రవేశానికి సహకరించిన ప్రతిపక్ష నాయకులకు, వివిధ పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరారు. దీనిని బీసీ నాయకులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బీసీలందరూ ఐక్యంగా ఉద్యోగిస్తూ అసాధ్యమైన ఆశయాలు సైతం సుసాధ్యం అవుతాయనడానికి ఇదొక నిదర్శనమని అన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి బండారు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు అనుగోజు నర్సింహాచారి, ట్రెజరర్ శాంతారావు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఎంఈవో రమను సన్మానించిన జిల్లా కలెక్టర్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



బాలమేళా ముగింపు ఉత్సవంలో భద్రాచలం మండల విద్యాశాఖ అధికారి టి.రమను జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సన్మానించారు. ఉత్తమ పరివేక్షణ నిర్వహించినందుకు గాను, రాష్ట్ర విద్యాశాఖ అమలు పరుస్తున్న కార్యక్రమాలను మండలంలో అన్ని పాఠశాలల్లో నిర్వహింప చేసేటట్లు ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తున్న సందర్భాలను పురస్కరించుకొని ఉత్తమ మండల విద్యాశాఖ అధికారి రమ, భద్రాచలం మండలం ఉత్తమ పాఠశాలగా ఎంపిక కాబడిన ఎంపీయూపీఎస్ జగదీష్ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్‌లను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా భద్రాచలం మండలంలోని పలువురు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## అన్ని వర్గాల సంక్షేమమే ప్రజాపాలన లక్ష్యం..ఎడమ కంటి

-రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



బూర్గం పహాడ్ ,మార్చి 19 ,ప్రభాతవార్త:

రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగ యువతకు చేయూతగా నిలిచిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం ప్రధాన కూడలిలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు ఎడమ కంటి సుధాకర్ రెడ్డి మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది ఏళ్లలో కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగులను పట్టించుకోలేదని విమర్శించారు. నీళ్లు ,నిధులు ,నియామకాలు అనే నినాదంతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ లో గత పది సంవత్సరాలు నిరుద్యోగులు ఏ ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రజా పాలన ఏర్పడి పది నెలలు కాకముందే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తూనే మరోవైపు రాజీవ్ యువ వికాసం పేరుతో సొంతంగా ఉపాధి ఏర్పరచుకొని యువత అభివృద్ధి చెందాలని ఆకాంక్షతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం హర్షణీయమని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని రేవంత్ రెడ్డి సారథ్యంలో నెరవేరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల యువజన అధ్యక్షులు హరీష్, ఉపాధ్యక్షులు సుశాంత్, నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాము, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం హర్షణీయం

-కాంగ్రెస్ నేతలు ఘనంగా సంబురాలు జరపండి

-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, భారత్ జోడో యాత్రలో ఇచ్చిన మాట ప్రకారం దేశంలోనే మొదటిసారిగా కులగణన నిర్వహించి అసెంబ్లీలో 42 శాతానికి పెంచుతూ బిసి రిజర్వేషన్ల అమలు చేసేందుకు బిల్లు ఆమోదం చేయడం హర్షణీయమని రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ మరియు కాంగ్రెస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలని, ప్రతి మండలంలో ఈ కార్యక్రమాలు జరగాలని, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలపడంతో పాటు సంబరాలు చేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఉప సంఘం చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, క్యాబినెట్ మంత్రులకు ధన్యవాదాలు తెలుపుతూ కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

సారపాక, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న నిరుద్యోగాన్ని రూపుమాపడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రూ.6 వేల కోట్లతో సుమారు 5 లక్షల మంది నిరుద్యోగులకు ఆసరాగా స్వయం ఉపాధిని అందించడం సంతోషకరమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. పథకాలు అర్హులైన యువతి యువకులు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి క్రిష్ణారెడ్డి, మారం వెంకటేశ్వరరెడ్డి, వారాల వేణు, ఎల్లంకి రామకృష్ణ,బేబీ చౌదరి, లేడా సాంబ, శంకర్,ఇంగువ రమేష్, కేసనపల్లి బేబీచౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో పాస్ చేయడం సంతోషకరం

చర్ల, ప్రభాతవార్త :



బీసీ రిజర్వేషన్ బిల్లుని అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు ఆమోదించి బిల్లు పాస్ చేయడం సంతోషకరమని బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు కొండ కౌశిక్ అన్నారు. బహుజనులను విస్మరిస్తే ఏ పార్టీకి రాజకీయ భవిష్యత్తు ఉండదనీ, తెలంగాణ రాష్ట్రంలో బహుజనులైన ఎస్సీ, ఎస్టీ, బీసీలు చైతన్యవంతం అయ్యారని, అసెంబ్లీలో బీసీ బిల్లు పాస్ చేయాల్సిన అనివార్యత అన్ని పార్టీలకు వచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని బీసీల చైతన్యం వల్లనే అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం అయ్యిందని అన్నారు. రాజ్యాధికారంలో బీసీలకు సమాన వాటా ఇవ్వడం ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు. రాజ్యాధికారంలో బీసీల జనాభాకు తగ్గ సమాన వాటా కాంగ్రెస్ బిఆర్ఎస్, బిజెపి ఏ రాజకీయ పార్టీ కూడా ఇప్పటివరకు ఇవ్వలేదని ధ్వజమెత్తారు.




## రమణీయంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం రమణీయంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు కోటి రామస్వరూప్ ఆచార్యులు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగల్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## ఘనంగా ఫేర్‌వెల్ వేడుకలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం పర్ణశాలలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఫేరువెల్ పార్టీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు రాబోయే పరీక్షలు బాగా రాసి ఉత్తీర్ణత సాధించాలని, వారి జీవితానికి ఇదే తొలి మెట్టు అని అన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి మరియు హెచ్ఎం సమ్మయ్య 10వ తరగతి విద్యార్థులు తమ పాఠశాల జీవితానికి గుడ్‌బైయ్ చెప్పి కళాశాలకు వెళ్ళనున్నారని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం ఏ.జే.ప్రభాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించడం పట్ల బీఎస్పీ హర్షం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు ఆమోదించి బిల్లు పాస్ చేయడం సంతోషకరమని బహుజన సమాజ్‌ప ఆర్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు తుర్రం రాజు అన్నారు. బహుజనులను విస్మరిస్తే ఏ పార్టీకు భవిష్యత్తు ఉండదని తెలంగాణ రాష్ట్రంలో బహుజనులైన ఎస్సీ, ఎస్టీ, బీసీలు చైతన్యవంతం అయ్యారని, అసెంబ్లీలో బీసీ బిల్లు పాస్ చేయాల్సిన అనివార్యత అన్ని పార్టీలకు వచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని బీసీల చైతన్యం వల్లనే అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం అయ్యిందని అన్నారు. రాజ్యాధికారంలో బీసీలకు సమాన వాటా ఇవ్వడం ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు.

# భద్రాద్రి జిల్లాలో కమ్యూనిస్టు పార్టీకి ప్రజాదరణ భేష్...

**- ప్రజలపక్షం వహించే పార్టీలనే జనం ఆదరిస్తారు**

**- సిపిఐ వందేళ్ల ఉత్సవాలు దేశవ్యాపితంగా ఘనంగా నిర్వహిస్తున్నాం**

కొత్తగూడెం, మార్చి 18 – ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీకే ప్రజాదరణ మెండుగా ఉందని, ప్రజలపక్షం వహించే పార్టీలనే ప్రజలు ఆదరిస్తారని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా అన్నారు. జగదల్పూరులో సమావేశం ముగించుకొని కొత్తగూడెం మీదుగా విజయవాడ వెళుతున్న క్రమంలో సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ సందర్శించి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాతో సమావేశమయ్యారు, జిల్లా రాజకీయ పరిస్థితలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ... కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే ప్రజా పోరాటాలకు రాష్ట్రంలోనే భద్రాద్రి జిల్లా ఆదర్శగా నిలుస్తోందని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎందరో జాతీయ నాయకులను కమ్యూనిస్టు పార్టీకి అందించిందని, ప్రజా ప్రతినిధులుగా ప్రజా గొంతుకను వినిపించే నేతలను చట్టసభలకు పంపిందన్నారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు జిల్లాలో పార్టీ విస్తరణకు, ప్రజా ప్రతినిధిగా ప్రజా సమస్యల పరిస్కారంకోసం నిత్యం శ్రమిస్తుండటం హర్షణీయమన్నారు. జిల్లాలో ఉన్న పోడుభూముల సమస్యపై, పేదలకు నివేశన స్థలాలు కోసం, రైతాంగ, కార్మిక సమస్యలపై భద్రాద్రి జిల్లా కమ్యూనిస్టు పార్టీ బలమైన ఉద్యమాలు నిర్వహించిందని తెలిపారు. సకాలంలో 2025 సభ్యత్వం పూర్తి చేసి రాష్ట్ర కేంద్రానికి అందించడంపట్ల జిల్లా నాయకత్వాన్ని అభినందించారు. సిపిఐ వందేళ్ల పూర్తిచేసుకుంటున్న సందర్భంగా దేశవ్యాపితంగా శత వసంతోత్సవాలు జరుగుతున్నాయని డిసెంబర్ 26వరకు ఉత్సవాలు జరుపుతామన్నారు. జాతీయ స్థాయిలో, రాష్ట్రాల స్థాయిలో భారీ భహిరంగ సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అయన వెంట సిపిఐ జాతీయ నాయకులు రామకృష్ణ పాండే, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ఉన్నారు.

# పిల్లల కలలకు రూపాన్ని ఇవ్వండి...

**- జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 18 – ప్రభాతవార్త:






పిల్లల కలలకు, వారి ఊహాశక్తికి సరైన ప్రోత్సాహాన్ని అందిస్తే వారి భవిష్యత్తు బంగారుమయం అవుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జిల్లాస్థాయి బాలమేళా ముగింపు ఉత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... మన భద్రాద్రి జిల్లాలో తీసుకున్న వినూత్న కార్యక్రమమైన బాలమేళ విజయవంతం అవటం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లల అభ్యసన అభివృద్ధి మెరుగుపడటంలో ఉపాధ్యాయులు అద్భుతమైన కృషి చేశారని పేర్కొన్నారు. జిల్లాలో తీసుకున్న కార్యక్రమం ఇంత త్వరగా ఫలితాలు ఇవ్వటం పట్ల ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు. జిల్లాస్థాయి బాలమేళా ముగింపు ఉత్సవం సందర్భంగా జిల్లాలో పిల్లల అభ్యసన అభివృద్ధి పరంగా చేసిన వివిధ కార్యక్రమాలు నిక్షిప్తం చేస్తూ ప్రదర్శించిన వీడియో అందరినీ అలరించింది. ఈ కార్యక్రమంలో మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన 23 పాఠశాలలను, అత్యుత్తమ పనితీరు కనబరిచిన పదిమంది కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఐదుగురు మండల విద్యాశాఖ అధికారులను ఈ సందర్భంగా సన్మానించారు. అంతేకాక మన జిల్లాలో వినూత్నంగా ప్రవేశపెట్టిన ప్రాథమిక స్థాయి నోటు పుస్తకాల ప్రాజెక్టును విజయవంతం చేయటంలో కీలక పాత్ర వహించిన 15 మంది రిసోర్స్ పర్సన్స్ ని కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ నాగరాజశేఖర్, ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్, సమ్మిళిత విద్య కోఆర్డినేటర్ సైదులు, అన్ని మండలాల మండల విద్యాశాఖ అధికారులు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తో పాటు సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ నుండి నంద, మురళి, కార్తీక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండలం బొమ్మనపల్లి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు చేసిన ప్రదర్శన అందరిని మంత్రముగ్ధులను చేసింది. వెంటనే స్పందించిన కలెక్టర్ గారు ఈ పిల్లలందరికీ నోటి పుస్తకాలు పెన్నులు బహుమతిగా అందజేశారు.

# ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

కొత్తగూడెం టౌన్, మార్చి 18 – ప్రభాతవార్త:

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ కొత్తగూడెంలోని ప్రైవేట్ ఆస్పత్రులను ఆకస్మిక తనిఖీ చేశారు. దానిలో భాగంగా అన్ని ప్రైవేట్ ఆస్పత్రులలో ధరల పట్టికను ప్రదర్శించాలని, పనిచేసే వైద్యుల సర్టిఫికెట్‌లను ఫైల్ చేయాలని తెలిపారు. అన్ని నిబంధనలను పాటించాలని ఎవరైనా ఉల్లంగిస్తే కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఆయుష్ ఆస్పత్రులన్నీ కూడా (ఆయుర్వేద, యునాని, హోమియో), ఫిజియోథెరపిస్టులు కూడా క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్టు కింద రిజిస్ట్రేషన్ చేయించాలని కోరారు. డీఎంహెచ్‌వోతో పాటు డిప్యూటీ డెమో ఫయాజ్ మొహియుద్దీన్, డిప్యూటీ పీఎంవో పాయం శ్రీను పాల్గొన్నారు.



# జీకేవోసీ, వీకేఓసీ పీవోను కలిసి శుభాకాంక్షలు తెలిపిన రజాక్

రుద్రంపూర్, మార్చి 18 – ప్రభాతవార్త:

జీకేవోసీ/వీకేవోసీ ప్రాజెక్టు అధికారి శ్రీరమేష్‌కు కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రాజెక్టు అధికారి శ్రీరమేష్‌కు డీవైజీఎంగా ప్రమోషన్ వచ్చిన సందర్భంగా జీకేవోసీ పిట్ సెక్రటరీ ఆధ్వర్యంలో వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పిట్ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ... రమేష్ ఆయు ఆరోగ్యాలు తో ఇంకా ఎన్నో పదోన్నతులు సాధించి, వీకే ఓసిపి పర్మిషన్ త్వరగా వచ్చే విధంగా, డిప్యూటేషన్ పై వెళ్లిన ఉద్యోగులు అందరూ తిరిగి వెనక్కి వచ్చే విధంగా చూడాలని, ఉద్యోగుల శ్రేయస్సు కొరకు కృషి చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ గోపు కుమార స్వామి, బ్రాంచ్ సెక్రెటరీ విప్లవ రెడ్డి, ట్రెజరర్ భీముడు, సెంట్రల్ కమిటీ సభ్యులు పోశం శ్రీనివాస్, సివిల్ పిట్ సెక్రటరీ కుమార్, మైన్స్ కమిటీ సభ్యులు దుర్గ సింగ్, నాయకులు గణేష్, శ్రీధర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ శ్రీధర్ పాల్గొన్నారు.






**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# జీఎంను కలిసిన ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు రజాక్

రుద్రంపూర్, మార్చి 18 – ప్రభాతవార్త:



ప్రాతినిధ్య సంఘం జీఎం స్థాయి( ఐఎన్టియుసి)స్ట్రక్చర్ కమిటీ అంశాలను కొత్తగూడెం ఏరియా జీఎం శాలెంరాజుకు ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ అందించారు.

1) వికే ఓసిపి ప్రైవేట్ వారితో కాకుండా సింగరేణి యాజమాన్యం చేయాలి, కార్మికులందరినీ ఏరియాలోని అడ్జస్ట్ చేయాలి.

2) జేవిఆర్‌ఓసీలో డంపర్స్, డోజర్స్, శవల్స్, గ్రేడర్స్, ఎస్కార్ట్స్ కాలం చెల్లిన హెచ్చీఎంఎం స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేస్తూ, హెవీ కెపాసిటీ వాటర్ ట్యాంకర్స్ ఏర్పాటు చేయాలి.

3) హైదరాబాద్ రిఫెరల్ మీద ఆపరేషన్ ఉన్న ప్రతి కార్మికుడికి వారి కుటుంబ సభ్యులకు వేల రూపాయల ముందు కట్టాల్సిన అవసరం వస్తుంది,అట్లా కట్టకుండా చూడాల్సిందిగా కోరుతున్నాం, కట్టిన వారికి అమౌంట్ వెనకకు వచ్చే విధంగా చూడాలి, మెరుగైన వైద్యం అందించాలి.

4) సమంత సిహెచ్పి, ఆర్ సి హెచ్ , క్వారీలలో వాటర్ ప్రాబ్లమ్ తో పాటు హెవీ డస్ట్ వస్తున్నది, ఆ సమస్యను త్వరగా పరిష్కరించ గలరు.

5) ఓసిపిసి వర్కింగ్ ప్లేసెస్ నందు రెస్ట్ షెల్టర్స్ మరియు షెల్టర్స్ ఏర్పాటు చేస్తూ వాటర్ మరియు కూలర్ ఏర్పాటు చేయాలి.

6) పి వి కే 5 నందు మహిళ అధికారులు,ఉద్యోగులు అత్యధిక సంఖ్యలో ఉన్నారు గాన వారికి సంబంధించి మౌలిక సదుపాయాలు వెంటనే ఏర్పాటు చేయాలి. పై సమస్యలన్నీ త్వరగా పూర్తి చేయాలని కోరడమైనది.

# ఎస్సీ వర్గీకరణ చట్టం రాకముందే గ్రూపు పరీక్షా ఫలితాలను ప్రకటించడానికి నిలిపివేయాలి

కొత్తగూడెం, మార్చి 18 – ప్రభాతవార్త:



ఎస్సీ వర్గీకరణ చట్టం రాకముందే గ్రూపు 1 గ్రూప్ 2 గ్రూప్ 3 పరీక్షా ఫలితాలను ప్రకటించడానికి నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఎస్సీ చట్టం వచ్చే అంతవరకు ఎలాంటి ఉద్యోగ నియమాకాలు చేయకూడదని డిమాండ్ చేస్తూ భద్రాద్రి కొత్తగూడెం లో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకులు నిరాహార దీక్షలు గత ఏడు రోజులుగా చేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం రుద్రంపూర్, గౌతంపూర్, ధన్బాద్ ఏరియాలకు సంబంధించినటువంటి మాదిగ కులస్తులు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుమేరకు నిరాహార దీక్షలో కూర్చుని నిరసన కార్యక్రమాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా మాదిగలు మాట్లాడుతూ... గౌరవ ముఖ్యమంత్రి మూడు దశాబ్దాలుగా చేయుచున్నటువంటి ఏబిసిడి వర్గీకరణను ఆగస్టు ఒకటో తారీకు ఆగస్టు 1వ తారీకుకోర్టు ఇచ్చిన తీర్పును అమలు పరచాలని మాదిగలకు అన్యాయం చేయకూడదని విజ్ఞప్తి చేస్తున్నారు మాదిగలకు అన్యాయం చేసి న్యాయపరంగా చట్టపరంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చినటువంటి రాజ్యాంగ ఫలితాలను సమన్యాయం జరగాలని 59 కులాలకు కూడా సమానంగా న్యాయం రావాలని ఉద్దేశంతో చేయుచున్న పోరాటానికి మాదిగలంతా ఏకీభవిస్తున్నారన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సలిగంటి బాబు మాదిగ, గూడెల్లి యాకయ్య మాదిగ, కుమార్మంద సంజీవరావు మాదిగ, కనుకుంట్ల రాజు మాదిగ, తాండ్ర విజయ్ కుమార్ మాదిగ, బండ కుమార్ మాదిగ, గాలి పెల్లి స్వామి మాదిగ, కొట్టే వెంకటస్వామి మాదిగ, కొవ్వూరి రాజేశ్వరరావు మాదిగ, ముత్యాల శ్రీనివాస్ మాదిగ, మారపల్లి వెంకట్ మాదిగ, బొడ్డు ఆదాం మాదిగ, తిందుర్తి సాయి మాదిగ, బుర్ర కోటేశ్వరరావు మాదిగ, బండ వెంకటస్వామి మాదిగ, జిల్లా పెల్లి భీమరాజు మాదిగ, అల్లి వేణు మాదిగ, మారపల్లి అంకుష్ మాదిగ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జాతీయ ఎస్టీ కమీషన్ మెంబర్‌ను కలిసిన సింగరేణి ఎస్సీ,ఎస్టీ సంఘాల నాయకులు

కొత్తగూడెం టౌన్, మార్చి 18 – ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు గిరిజన కుటుంబాల సమస్య లను ప్రత్యేకంగా సాగునీటి, వారియొక్క కష్ట సుఖలను తెలుసుకోవటానికి రెండు రోజుల పర్యాటనకు వచ్చిన సందర్భంగా జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్‌ను అశ్వారావుపేటలో ఉన్నా టీఎస్ ఆయిల్ ఫైడు విశ్రాంతి భవన్ సింగరేని ఎస్సీ,ఎస్టీ సంఘాల నాయకులు కలిసి పూల బోకే ఇవ్వటం జరిగింది. సింగరేణి కాలరీసు హెడ్ ఆఫీస్‌లో భారతరత్నబాభాసాహెబ్ బీఆర్ అంబేద్కర్ కాంశ్య విగ్రహం రూ. 20లక్షల నుంచి రూ. 30 లక్షల వరకు ఖరీదు చేసే విగ్రహం తొందరగా వచ్చే నెల 14 తేదీ లోపు పెట్టించాలని కోరటం జరిగింది. దానికి ఆయన సానుకూలంగా స్పందించారు. వెంటనే సింగరేణి సీఎండీ వి బలరాంతో మాట్లాడుతా అని హామీ ఇచ్చినాడు. జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వరావు అంఘోత్ భాస్కర రావు, భూక్యా నాగేశ్వరావు, గిరిజన ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల పట్ల ఓఅండ్ఎం ఉద్యోగులకు అవగాహన కల్పిస్తున్నాం

**– కొత్తగూడెం సర్కిల్ సూపరింటెండెంట్ మహేందర్**

కొత్తగూడెం, మార్చి 18 – ప్రభాతవార్త:

విద్యుత్ ప్రమాదాల పట్ల ఓఅండ్ఎం ఉద్యోగులకు అవగాహన కల్పిస్తూ వారి శ్రేయస్సు గురించి పాటుపడుతున్నామని కొత్తగూడెం సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ మహేందర్ స్పష్టం చేశారు. ఓఅండ్ఎం ఉద్యోగులు భద్రత పట్ల అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎప్పటికప్పుడు సూచనలు జారీ చేస్తూ వారికి భద్రత పరికరాలు అందజేస్తున్నామని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి, క్షేత్రస్థాయిలో పనిచేప ఉద్యోగులందరూ నివారణ చర్యలు చేపడుతున్నామన్నారు. సెక్షన్ ఇంచార్జి ప్రతీ రోజు 15 నిమిషాలు పనికి ముందు భద్రత చర్యల గురించి సిబ్బందితో చర్చించాలని, అనుమతి కలిగిన అదికారి తగిన జాగ్రత్తతో మాత్రమే లైన్ క్లియర్ ఇవ్వాలని, ఫోన్ ద్వారా లైన్ క్లియర్లను ఇవ్వడాన్ని నివారించాలని, విధుల్లో ఉన్న ఎస్ఎల్ఐ, ఎల్ఐ బ్రేక్ డౌన్ వర్కర్ లొకేషన్ వద్ద ఉండాలని, లైనన డిశ్చార్జి చేయబడిందని, పనిని నిర్వహించడానికి సురక్షితంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఫీల్డ్ సిబ్బందికి అన్ని భద్రతా పరికరాలను అందుబాటులో ఉంచాలని, తప్పనిసరిగా వినియోగించేటట్లు చేయాలన్నారు. లైన్ సమీపంలో ఓల్టేజ్ డిటెక్టర్‌ను ఉంచడం, ఎర్త్ డిశ్చార్జి రాడ్‌ను తాకడం ద్వారా లైన్‌డెడ్‌గా ఉందని నిర్ధారించుకోవాలని, లైన్‌కు రెండు వైపులా సరైన ఎర్తింగ్ కోసం అన్ని దశల్లో ఎర్త్ డిశ్చార్జి రాడ్‌ను ఉపయోగించాలని చెప్పారు. టీజీ ఎన్పీడీసీఎల్ లో తాజా ప్రమాణాల భద్రతా విధానాలతో ఉద్యోగులకు తగు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ, సిబ్బందికి అన్ని రకాల భద్రత పరికరాలు అనగా హెల్మెట్, గ్లోవ్స్, పోర్టబుల్ ఎర్తింగ్ షార్ట్, సర్క్యూట్ కిట్లు, సేఫ్టీ షూస్, ఇన్సులేటెడ్ టూల్స్, వోల్టేజ్ డిటెక్టర్ మొదలైనవి అందచేస్తూ, వారికి నియమిత కాల వ్యవధిలో సమీక్షలు నిర్వహిస్తూన్నామని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి ఫీల్డ్ సిబ్బంది నుండి సీనియర్ అధికారుల వరకు ఉద్యోగులందరి నుండి సమిష్టి కృషి అవసరమని, సమర్థవంతంగా తగ్గించడానికి అన్ని అంశాలలో భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా ముఖ్యమని, నిరంతర శిక్షణ, భద్రతా పద్ధతులను బలోపేతం చేయడం వలన సంస్థలోని భద్రతా ప్రమాణాలను పెంచగలుగుతున్నామని తెలిపారు.

# ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయండి : చీకటి కార్తీక్

**– ఆర్టీఏ కమిటీ సభ్యులు బాదర్ల జోషి తో కలిసి పరీక్షా కిట్ల పంపిణి**

కొత్తగూడెం టౌన్, మార్చి 18 – ప్రభాతవార్త:



10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా రాయాలని యూత్ కాంగ్రెస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ సూచించారు. పాల్వంచ మండలం కెపి జగన్నాథపురం లోని ప్రభుత్వ జెడ్పి హైస్కూల్ లో రీజనల్ ట్రాన్స్పోర్ట్ ఆథారిటీ కమిటీ సభ్యులు జోషి ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్, పెన్సిల్, స్కెల్ తో కూడిన పరీక్ష కిట్స్ లను చీకటి కార్తీక్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒత్తిడిని జయించి సమర్థవంతంగా పరీక్షలు రాసేలా ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. పరీక్షల సమయం దగ్గర పడుతుందని ఆందోళన చెందకుండా ఏకాగ్రతతో చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థులపై తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పరీక్షలు రాసి ఉత్తమమైన ఫలితాలను పొందాలన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరేలా విద్యార్థులకు పలు రకాల మార్గదర్శకం చేశారు. ఈ క్రమంలో గ్రామ పెద్దలు బానోత్ బాలాజీ నాయక్, ధర్మపురి ప్రసాద్, దంతూజు కామాచారి, తిప్పిరెడ్డి లచ్చిరెడ్డి, బానోత్ కుమార్, భూక్య ప్రసాద్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ నాగారం కాలనీ నల్లమోతు పవన్, వన్నాపురం నరేష్, మాలోత్ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ స్కూల్‌గా ఉయ్యాలబడవ పాఠశాల

**– కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం**

లక్ష్మీదేవిపల్లి, మార్చి 18 – ప్రభాతవార్త:



భద్రాది కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం చాతకుండా కాంప్లెక్స్ నుండి మండల బెస్ట్ స్కూల్‌గా ఎంపిక చేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శిక్షణ కేంద్రంలో ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి ఎఫ్ఎల్ఎన్ బాలమేళ ముగింపు కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని 23 మండలాలకు సంబంధించిన బెస్ట్ స్కూల్‌ను ఆహ్వానించి కలెక్టర్, డి ఈ ఓ గారి చేతుల మీదగా మెమెంటో, శాలువాతో సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాయం ఆనందరావు (ఏటీఎఫ్ జిల్లా అధ్యక్షులు), సహోపాధ్యాయులు బానోత్ రాములు నాయక్ (టీఎస్‌టీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి)ని శాలువా మెమొంటోతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి మండల విద్యాశాఖ అధికారి పి. కృష్ణయ్య, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఏ.నాగ రాజశేఖర్, మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాల్గొని ఇరువురి ఉపాధ్యాయులను శుభాకాంక్షలు తెలియజేశారు.






# యువత అవకాశాన్ని వినియోగించుకోవాలి: దొండపాటి వాసు

జూలూరుపాడు, మార్చి 18 – ప్రభాతవార్త:



నేటి నుంచే రాజీవ్ యువ వికాసంకు దరఖాస్తుల స్వీకరణ అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని జూలూరుపాడు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొండపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకం కింద ప్రభుత్వం నుంచి దరఖాస్తులను స్వీకరించనుందని అన్నారు. క్యాటగిరీ1 కింద రూ. లక్ష వరకు రుణం అందించి 80 శాతం రాయితీ ఇస్తుంది. క్యాటగిరీ2 కింద రూ. లక్ష నుంచి రూ.2 లక్షల వరకు రుణాలను మంజూరు చేసి 70 శాతం రాయితీ కల్పిస్తుంది అని వివరించారు. క్యాటగిరీ3 కింద రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల లోపు రుణాలను అందజేసి 60 శాతం రాయితీ ఇవ్వనుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని అర్హులైన యువత వచ్చేనెల ఏప్రిల్ ఐదవ తారీకు వరకు దరఖాస్తు వెబ్సైట్ హెచ్‌టీటీపీఎస్ టీజీవోబీఎంఎంఎస్. సీజీజీ. జీవోవి. ఇన్ చేసుకొని ఒక లక్ష రూపాయల నుండి మూడు లక్షల వరకు లోన్ తీసుకుని ఉపాధి పొందుతూ వ్యాపార రంగంలో అభివృద్ధి చెందుతూ ముందుకు సాగుతూ ఉండాలని ఆయన అన్నారు.

# విద్యార్థులు భవిష్యత్తు లక్ష్యాలను ఎంచుకోవాలి: ఎస్సై రవి

**– పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు**




జూలూరుపాడు, మార్చి 18 – ప్రభాతవార్త:

విద్యార్థులు భవిష్యత్తు లక్ష్యాలను సరిగా ఎంచుకొని నిబద్ధతతో గమ్యాలను చేరుకోవాలని ఎస్సై రవి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వీడ్కోలు సభలో ఎస్సై రవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ఈ నెల 21 నుండి జరుగునున్న వార్షిక పరీక్షల్లో విద్యార్థులు చక్కగా వ్రాసి ఏ గ్రేడ్ లో ఉత్తీర్ణుల అవ్వాలని ఆకాంక్షించారు. మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ప్రతి ఒక్కరికి తల్లితండ్రుల తర్వాత గురువుకే ప్రముఖ స్థానం ఉందని గురువుకు మించిన దైవం లేదని ఆయన పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించుకుని ఆటపాటల మధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఏపిపిసి చైర్మన్ మందా స్రవంతి పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు, శాంతకుమారి, వెంకటేశ్వర్లు, జివిఆర్ ప్రసాద్, కృష్ణ గురుమూర్తి, ఎస్వి పటేల్ శకుంతల, లలిత, ఉమా, సునీత, రమేష్ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువులు పంపిణి

అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 18:



మణుగూరు సింగరేణి కార్మికుడు తన ఔదార్యం చాటుకున్నారు. వలస ఇటుకల తయారీ కార్మికులకు దుస్తులు, బియ్యం నిత్యవసర వస్తువులు అందజేసి నమణుగూరు ఏరియా ఓసి2 లో డి సీ ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తున్న దాసరి వెంకటేశ్వర్లు. తన తాత దాసరి లక్ష్మయ్య జ్ఞాపకార్థం మొండికుంట ఇటుక బట్టీల వద్ద పనిచేస్తున్న ఒరిస్సా కు చెందిన వలస ఇటుకల తయారీ కార్మికుల కుటుంబాలకు మంగళవారం నాడు మహిళలకు చీరలు, పురుషులకు కండువాలు మరియు బియ్యం నిత్యావసర వస్తువులు అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పూర్వీకుల జ్ఞాపకార్థం ఏదో ఒక సామాజిక కార్యక్రమాన్ని చేపట్టడం ఒక అలవాటుగా చేసుకున్నానని నిరుపేదలు ఆదివాసీలు వలస ఇటుకల తయారీ, భవన నిర్మాణ కార్మికులకు సహాయం చేయటం తనకి ఎంతగానో సంతృప్తిని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త అంగోత్ మంగీలాల్, చంద్రశేఖర్, షేక్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు న్యాయం చేయండి

- కొత్త ప్రభుత్వంలో ఉద్యమంలో పాల్గొన్న వారికి 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలి
- ఇచ్చిన హామీని నిలబెట్టుకోండి
- అసెంబ్లీలో ఎమ్మెల్యే కూనంనేని డిమాండ్

కొత్తగూడెం, మార్చి 18 - ప్రభాతవార్త:



ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో అసువులు బాసిన వారి కుటుంబాలతో పాటు ఉద్యమంలో పాల్గొన్న వారికి ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం అసెంబ్లీ సమావేశాల్లో ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర అవతరణ సందర్భంగా ఉద్యమంలో పాల్గొన్న కొన్ని వందల మంది కేసులతో జైళ్లకు కూడా వెళ్లారు. టీఆర్ఎస్ ప్రభుత్వంలో న్యాయం జరగలేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వారికి న్యాయం చేయాలి. 250 గజాల ఇంటి స్థలాలు ఇవ్వాలి. నిజంగా ఉద్యమంలో పాల్గొన్న వారికి ఖచ్చితంగా న్యాయం చేయాలి. అధికారులు, గ్రామసభల ద్వారా నిర్ధారించి వారికి తగిన రీతిగా న్యాయం చేస్తే వారంతా సంతోషపడతారు. తన ప్రసంగం మధ్యలో అడ్డుపడిన కౌశిక్‌రెడ్డిపై ఎమ్మెల్యే ఫైర్ అయ్యారు. నేను చెప్పింది మంచి ఆలోచన అయితే మీరు తప్పుబట్టడం సరికాదన్నారు. మీకు తెలియకపోతే మాట్లాడకండని ఘాటుగా సమాధానం ఇచ్చారు.

## ఎర్రుపాలెం వ్యవసాయ మార్కెట్ సబ్ యార్డును పరిశీలించిన బండారు నరసింహారావు

ఎర్రుపాలెం ప్రభాతవార్త:



మార్కెట్ కమిటీ సెక్రెటరీ కె.చంద్రశేఖర్ ను యార్డులో నిల్వలు,గోడౌన్ సామర్థం వివరాలు అడిగి తెలుసుకొన్నారు.అనంతరం అక్కడ ఉన్న రైతులు యార్డ్ లో సరైన ప్లాట్ ఫామ్స్ లేవని వేమెంట్ కాటా పనిచేయడం లేదని పలు సమస్యలు అడిగినారు వీటన్నింటినీ పరిష్కరించడానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని చైర్మన్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ దినేష్ కుమార్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆవులూరి సత్యనారాయణ రెడ్డి, ఎరుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు యన్నం పిచ్చిరెడ్డి, గూడేటి బాబురావు,మండల సీనియర్ నాయకులు అనుమోలు వెంకటకృష్ణారావు, సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు,మండల మైనార్టీ అధ్యక్షులు షేక్ జానీ బాషా, టౌన్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, ఆత్మ కమిటీ డైరెక్టర్ కంచర్ల వెంకట నరసయ్య,మల్లెల లక్ష్మణరావు,యూత్ కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు, నాయకులుబుర్రా నారాయణ, రేఖ నాగరాజు, వేములపల్లి వాసు, తదితరులునాయకులు పాల్గొన్నారు.

## బీసీ బిల్లు రాష్ట్రానికే కాదు ఈ దేశానికే ఆదర్శం

- సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్
- మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు

కరకగూడెం,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ,జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్ పొదెం వీరయ్య ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో ఇచ్చిన మాట ప్రకారం దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో కులఘనన నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో అత్యంత ప్రతిష్టాత్మకంగా బిల్లును ఏకగ్రీవంగా ఆమోదం చేసుకున్న సందర్భంగా ఘనంగా సంబరాలు నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు,టైగర్ రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.అనంతరం వారు మాట్లాడుతూ, బీసీల బిల్లు రాష్ట్రానికి కాదు ఈ దేశానికి ఆదర్శం అంటూ, తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ విప్లమాత్మక ఆడుగన్నారు.తెలంగాణలో ఓబీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ ఇచ్చిన హామీని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం నెరవేర్చిందన్నారు.కులఘనన ద్వారానే బీసీలు అనగారిన వర్గాలు తమ హక్కులు పొందగలరని తెలంగాణ బిసి ప్రజలకు ఇంతటి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , ఉప సంఘం చైర్మన్ ఉత్తంకుమార్ రెడ్డి ,అదేవిధంగా క్యాబినెట్ మంత్రులందరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు ప్రభుత్వ చేపట్టాలి
- ఏఐకెఎస్ జిల్లా కార్యదర్శి జక్కుల రామారావు

బోనకల్, ప్రభాతవార్త :



ఈ నెల 20న వైరా కమ్మవారి కల్యాణమండపంలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం(ఏ ఐ కె ఎస్) ఖమ్మం జిల్లా 21 మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి జక్కుల రామారావు పిలుపునిచ్చారు. గోవిందాపురం (ఎల్) లో యంగల ఆనందరావు అధ్యక్షతన మంగళవారం జరిగిన సన్నాహాక సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రైతుల ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోసం మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించి, రైతుల చైతన్యంతో పోరాటాలకు సమయాత్వం చేయనున్నట్టు తెలిపారు. పంటలు రుణమాఫీ, రైతు భరోసా సంపూర్ణంగా అమలు చేసి రైతుల విశ్వాసాన్ని చాటాలని ప్రభుత్వానికి సూచించారు. మార్క్ పేడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేసి దళారీల చేతిలో బలి కాకుండా రైతులను ఆదుకోవాలి కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, సంఘం నాయకులు చింతలచెర్వు మాధారయ్య, పుచ్చకాయలు తిరుపయ్య తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

- కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి
- హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ చైర్మన్ కందుకూరి రాకేష్

ముదిగొండ ప్రభాతవార్త :

కష్టపడి చదువుకొని ఉన్నంత శిఖరాలు చేరుకోవాలని హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ చైర్మన్ కందుకూరి రాకేష్ అన్నారు. మండల కేంద్రం ముదిగొండలోని జడ్.పి.హెచ్.ఎస హైస్కూల్లో మంగళవారం నిర్వహించిన వార్షిక దినోత్సవ కార్యక్రమం లో ఆయన పాల్గొని ఈనెల 21న జరగనున్న పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులకు హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ నుండి పరీక్ష సామాగ్రి ఫ్యాడ్, పెన్సిల్, స్కేల్,ఎరేజర్, వంటి సామాగ్రి విద్యార్థులకు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.ఓ.రవి కుమార్, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ రమేష్, ప్రధానోపాధ్యాయులు శాంతి కుమారి,పద్మ చారిటబుల్ ట్రస్ట్ చెరుకూరి జనార్దన్ రావు,జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ వాసిరెడ్డి శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# రెండోరోజు పర్యటించిన ఎస్టీ కమీషన్ సభ్యులు హుస్సేన్

**గిరిజన గ్రామాల్లో గ్రామ సభలు**
**గిరిజనులకు అడవులపై పూర్తి ఆధిపత్యం కలదు**
**చట్టాల్లో లొసుగులు ఉంటే గిరిజనుల సౌకరార్ధం సవరించాలి**

అశ్వారావుపేట రూరల్, మార్చి 18 ప్రభాతవార్త

ఆదివాసీ గిరిజనులకు సేవ చేసుకునే అవకాశం అధికారులకు దక్కిందని అటువంటి కావున మీ కార్యాలయాలకు వచ్చే గిరిజనులను మర్యాద పూర్వకంగా పలకరించి సమస్యలు తప్పనిసరిగా పరిష్కరిసే జీవితాంతం గిరిజనులు మిమ్మల్ని దేవుళ్ళలా భావిస్తారని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ తెలిపారు. మండలంలోని కావిడగుండ్ల, గాండ్లగూడెం కొండరెడ్ల గ్రామాలలో ఏర్పాటు చేసిన గ్రామ సభలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండకోనల్లో నివసించే గిరిజనులకు అడవులపై పూర్త ఆధిపత్యం



ఉందని అందుకు ఫారెస్ట్ అధికారులు అడ్డుచెప్పరాదని, అడవులలో దొరొకే అటవీ ఫలాలతో మొదలుకొని ప్రతీ అంశంలో వారికి హక్కు ఉంటుందని అన్నారు. గిరిజనుల ఆవాసాలలో తప్పనిసరిగా రోడ్డు, విద్యుత్ సౌకర్యం కలి ంచడానికి అటవీ అధికారులు తప్పనిసరిగా అవకాశం కల్పించాలని, అటవీచట్టంలో ఏమైనా లొసుగులు ఉంటే



గిరిజనుల సౌకర్యార్ధం సవరించాలని, 9 కొండరెడ్ల గ్రామాలలో ఉన్న గిరిజనులకు రోడ్డు, కరెంట్ సౌకర్యం ఒక నెలలో పరిష్కరంచాలని, పోడు సమస్యను పరిష్కరించాలని, కొత్తగా చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. గిరిజనుల కోరిక మేరకు మినీ ఐటిడిఎ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలని పేర్కొన్నారు. ఈ గ్రామాలకు బస్ సౌకర్యం కల్పించడానికి ఆర్‌టిసి ఎండి సజ్జనర్‌తో మాట్లాడి కృషిచేస్తానని అన్నారు. గిరిజనులకు ఏ సమస్య ఉన్న తెలియజేయాలని పేర్కొన్నారు. అంతకుముందు కావిడగుండ్లలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలను సందర్శించారు.

అనంతరం ఐటిడిఎ పిఓ రాహుల్ మాట్లాడుతూ కావిడగుండ్ల, గాండ్లగూడెం గ్రామాలలోని గిరిజన రైతులకు సంబంధించిన పోడు పట్టాలు దాదాపు 60 మంది గిరిజనులకు అందించడం జరిగిందని ఇంకా ఎవరైనా ఉంటే తప్పనిసరిగా సర్వేచేసి అందిస్తామన్నారు. గిరిజన నిరుద్యోగ యువత కొరకు జాబ్‌మేళ ఐటిడిఎ ద్వారా నిర్వహిస్తున్నామని కాని ఎవరూ వినియోగించుకోవడం లేదన్నారు. త్వరలో గిరిజన యువత సౌకర్యార్ధం దమ్మపేట, అశ్వారావుపేటలో జాబ్‌మేళ నిర్వహిస్తామని అన్నారు. పోడు పట్టాలు తీసుకున్న రైతులు తక్కువ ఖర్చుతో అధిక లాభాలు వచ్చే పంటలు వేసుకోవాలన్నారు. అదే విధంగా దమ్మపేటలో మినీ గిరిజన దర్బార్ నిర్వహించి గిరిజనుల సమస్యలు పరిష్కరిస్తానికి కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెవిఆర్ ట్రస్ట్ చైర్మన్ జలగం ప్రసాదరావు, ఎఫ్‌డిఓ దామోదర్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ డిసిఎల్ మహేందర్, డిడి మణెమ్మ, తహశీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎటిడిఓ చంద్రమోహన్, మాజీ సర్పంచ్‌లు, డిఇ బాపనయ్య, ఎఇ ప్రసాద్, ఇతర శాఖల అధికారులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఉపయోగపడే మొక్కలనే నాటాలి

**- పోడు వ్యవసాయానికి విద్యుత్ లైన్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి...**
**- విద్యార్థులకు పాఠశాల నుండే ప్రకృతి పట్ల అవగాహన కల్పించాలి..**
**- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం, మార్చి 18 - ప్రభాతవార్త:

జిల్లావ్యాప్తంగా పోడు వ్యవసాయం చేసే రైతులకు నీటి సౌకర్యం కొరకు విద్యుత్తు లైన్ ల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని పోడు వ్యవసాయంకు విద్యుదీకరణ, ఉపాధి హామీ పనుల పురోగతి, త్రాగునీటి సంరక్షణ చర్యలు, మొక్కల పెంపకం, ఇంకుడు గుంతలు త్రవ్వకాలు, మీసేవ దరఖాస్తులు, ధరణి మరియు ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిష్కారం కై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోడు పట్టాలు పొందిన రైతులు వ్యవసాయం చేయడానికి వీలుగా నీటి





వసతి కల్పించుటకు గాను వ్యవసాయ భూములకు విద్యుదీకరణ కు అవసరమైన లైన్ల ఏర్పాటుకు అటవీశాఖ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు సమన్వయంతో తగిన ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ఎక్కడ అయితే విద్యుత్తు లైన్లు అవసరమో పంచాయతీ సెక్రటరీ గుర్తించి, విద్యుత్ లైన్ల మంజూరుకు అవసరమైన పత్రాలు, గ్రామసభ ఆమోదంతో అటవీశాఖ అధికారులకు తెలపడం ద్వారా విద్యుత్ లైన్లు ఏర్పాటు చెయ్యాలని కలెక్టర్ తెలిపారు. గిరిజన రైతులకు నీటి సౌకర్యం కల్పించేందుకు గాను విద్యుత్ లైన్ లో ఏర్పాటు సహకరించాలని అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ ను కలెక్టర్ కోరారు. జిల్లాలోని అన్ని మండల అటవీ శాఖ రేంజర్లు అటవీ శాఖ పరిధిలో ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టవలసిన పనులను గుర్తించి నివేదికలు అందించటం ద్వారా త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఉపాధి హామీ పథకం లక్ష్యాలను పూర్తిచేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని వ్యవసాయ భూముల్లో ఫామ్ పౌండ్ ( నీటి గుంటలు) త్రవ్వకాల కోసం రైతులకు అవగాహన కల్పించడంలో వ్యవసాయ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. రాష్ట్రంలో ఘనంగా నిర్వహించేటువంటి బతుకమ్మ పండుగలో పూజకు ఉపయోగించే తంగేడు పువ్వు జిల్లాలో ఎక్కడా కనపడటం లేదని, ప్రజలకు ఉపయోగపడే మొక్కలను పెంచాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని నర్సరీలలో ఇప్ప, కరక్కాయ, చింత, విష ముష్టి, కుంకుడు, తంగేడు వంటి మొక్కలను పెంచాలని సూచించారు. మొక్కలు పెంచడానికి వీలుగా గింజల సేకరణ చేపట్టాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలోని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా మునగ సాగు, అజోల్ల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం, చేపల పెంపకం మరియు వెదురు సాగుపై అవగాహన కల్పించాలని, క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు రైతులు తమకు ఈ పంటల గురించి ఎవరూ చెప్పలేదని, అవగాహన కల్పించలేదని దృష్టికి వచ్చిందని, వ్యవసాయ అధికారులు పద్ధతి మార్చుకొని క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని లేనియెడల కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, అడిషనల్ డి ఆర్ డి ఓ రవి, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, ఎస్సీ సంక్షేమ అధికారి అనసూర్య, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, మిషన్ భగీరథ నలిని, మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంవో గా కంపెనీ వైద్యాధికారే కొనసాగుతారు...

**- దానిపై ఎలాంటి అపోహలు అవసరం లేదు...**
**- సింగరేణి అధికారుల సంఘం(సీఎంవోఏఐ) స్పష్టీకరణ**

కొత్తగూడెం, మార్చి 18 - ప్రభాతవార్త:

సింగరేణిలో 42 వేల ఉద్యోగుల వైద్య సేవలకు సంబంధించిన పరిపాలన బాధ్యతలు నిర్వర్తించే ముఖ్య వైద్యాధికారి (చీఫ్ మెడికల్ ఆఫీసర్) పోస్టులో సంస్థ లో పనిచేస్తున్న వైద్యాధికారులే ముమ్మందు కూడా కొనసాగుతారని బొగ్గు గని అధికారుల సంఘం (సీఎంవోఏఐ) అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీపతి గౌడ్, పెద్ది నర్సింహులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విషయంలో సింగరేణి వైద్య అధికారులు ఎలాంటి అపోహలకు, ఆందోళనకు గురి కావొద్దని వారు కోరారు. కార్మికులకు అందించే వైద్య సేవలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దాలన్న యాజమాన్యం ఆకాంక్షలను వీలైనంత త్వరగా సాకారం చేసే క్రమంలో విలువైన సలహాలు, సూచనలు అందించే బాధ్యతలను మాత్రమే చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ (సీఎంఎస్) గా పనిచేసే వారు నిర్వర్తిస్తారన్నారు. గత 136 ఏళ్లుగా తెలంగాణ రాష్ట్రం వరకే పరిమితం అవుతూ బొగ్గు ఉత్పత్తిలో ఉన్న మన సంస్థను రానున్న రోజుల్లో ఇతర రాష్ట్రాల్లో, విదేశాల్లోనూ విస్తరించేందుకు యాజమాన్యం అనేక కార్యక్రమాలు చేపడుతోందని గుర్తుచేశారు. ముఖ్యంగా పునరుద్పాదక ఇంధన వనరుల రంగంలోకి, అరుదుగా లభించే ఖనిజ వనరుల రంగంలోకి సింగరేణి విస్తరించే విషయంలోనూ అంతర్జాతీయంగా పేరు గడించిన ప్రైజ్ వాటర్ కూపర్, డెలాయిట్ లాంటి సంస్థలను కన్సల్టెంట్లుగా నియమించుకొని సేవలు తీసుకుంటున్న విషయాన్ని వారు గుర్తుచేశారు. సింగరేణి సంస్థ రాష్ట్ర, దేశ ఇంధన అవసరాల కోసం రానున్న రోజుల్లో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని చేపట్టాలని నిర్ణయించిందని, కానీ మన రాష్ట్రంలో ఉన్న బొగ్గు గనుల్లో నిక్షేపాలు త్వరితగతిన తగ్గుతున్న నేపథ్యంలో కొత్త బొగ్గు బ్లాక్ ల సాధన కోసం యాజమాన్యం వేలంలో పాల్గొనాలని తమ సంఘం తరఫున కోరినట్లు తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వం కూడా సానుకూల నిర్ణయం తీసుకోవాలని వినతిపత్రం సమర్పించామన్నారు. అలాగే కోల్ ఇండియా లోని అధికారులకు చెల్లించిన విధంగానే 2022-23 సంవత్సరపు పీఆర్పీని సింగరేణి అధికారులకు కూడా వెంటనే చెల్లించేలా యాజమాన్యాన్ని ఆదేశించవలసినదిగా ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లుని కోరగా వారు సానుకూలంగా స్పందించారని దానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. సీఎండీ కూడా పూర్తిస్థాయిలో పీఆర్పీ చెల్లింపు విషయంలో సహకరిస్తున్నందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

# మీ కృషి మీకు అద్భుతమైన ఫలితాలను తెస్తుంది....

**- పదో తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన సీఎండీ బలరాం**

కొత్తగూడెం, మార్చి 18 - ప్రభాతవార్త:



ఎస్ఎస్‌సీ బోర్డ్ పరీక్షలు ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు జరగనున్నాయని, దీనికి సంబంధించి సింగరేణి సీఎండీ బలరాం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. బోర్డు పరీక్షలు విజయానికి ఒక సోపానం దానికి మీ శాయశక్తులా కృషి చేయండి! మీ కృషి మీకు అద్భుతమైన ఫలితాలను తెస్తుంది. దృష్టి కేంద్రీకరించండి, సానుకూలంగా ఉండండి. మిమ్మల్ని మీరు నమ్ముకోండి మరియు ప్రకాశవంతంగా , పరీక్షలలో ఉత్తీర్ణత సాధించడానికి మనస్సు యొక్క స్పష్టత, ఆత్మవిశ్వాసం ఉండాలని కోరుకుంటున్నాను! మీరువు కష్టపడి చదివారు. విజయం సిద్ధమయ్యే మరియు పట్టుదలతో ఉండే వారికే అనుకూలంగా ఉంటుంది. శుభాకాంక్షలు! ప్రశాంతంగా ఉండండి, నమ్మకంగా ఉండండి మరియు మీ జ్ఞానాన్ని పని చేయనివ్వండి! మీ ప్రయత్నాలు మీరు పొందవలసిన విజయంగా మారాలి. బోర్డు పరీక్షలు మరో సవాలు మాత్రమే దానిని ఆత్మవిశ్వాసంతో జయించండి! ఒత్తిడి లేదు, భయం లేదు మీ ఉత్తమ ప్రయత్నం చాలు. శుభాకాంక్షలు. సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ జి శ్రీనివాస్ కలిసిన సందర్భంగా ఎన్ బలరామ్ సింగరేణి సిఎండి పై మాటలు చెప్పారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**

**ఓటరు జాబితా సవరణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం**



**ఖమ్మం, మార్చి 18, ప్రభాతవార్త**

జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఓటర్ జాబితా సవరణపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో ఓటర్ జాబితా సవరణ పకడ్బందీగా జరగాలని, ప్రజాస్వామ్య విలువలు నెలకొల్పేందుకు ఓటర్ జాబితా చాలా కీలకమని, సరైన ఓటర్ జాబితాతో ఎన్నికలు నిర్వహిస్తే ప్రజాస్వామ్యం నిలబడుతుందని అన్నారు. ఓటర్ జాబితా, పారదర్శకమైన పోలింగ్ సిబ్బంది, ఈవిఎం యంత్రాలు, బ్యాలెట్ పేపర్లు ఎన్నికల వ్యవస్థకు కీలకమని అదనపు కలెక్టర్ అన్నారు. ఎన్నికల సమయంలో కాకుండా ఓటర్ జాబితా సవరణపై రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఓటర్ జాబితా నుంచి పేర్లు తొలగించే సమయంలో తప్పనిసరిగా నిర్దేశిత మార్గదర్శకాలు పాటించాలని అన్నారు. జిల్లాలో ఫారం 6 క్రింద 4 వేల 734 దరఖాస్తులు రాగా, 3 వేల 267 నూతన ఓటర్లను నమోదు చేశామని, 943 దరఖాస్తులు తిరస్కరించామని, 550 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఫారం 7 క్రింద 3 వేల 352 దరఖాస్తులు రాగా, 2450 పరిష్కరించామని, 411 దరఖాస్తులు తిరస్కరించామని, 491 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఫారం 8 క్రింద 11 వేల 820 దరఖాస్తులు రాగా, 9వేల 573 పరిష్కరించామని, 1320 దరఖాస్తులు తిరస్కరించామని, 927 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో ఉన్న 1459 పోలింగ్ కేంద్రాలకు గాను ఈవిఎం గోడౌన్ లో 5 వేల 824 బ్యాలెట్ యూనిట్లు, 2 వేల 202 కంట్రోల్ యూనిట్ లు, 2 వేల 218 వివి ప్యాట్ లు అందుబాటులో ఉన్నాయని అదనపు కలెక్టర్ రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. గత అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసిన ఇద్దరు అభ్యర్థులు వ్యయ వివరాలు నమోదు చేయలేదని అదనపు కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని కోరారు. ఓటర్ జాబితా సవరణపై ఎటువంటి సందేహాలు, ఫిర్యాదులు, సూచనలు ఉన్న తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో బి.ఎస్.పి. పార్టీ ప్రతినిధి సి.హెచ్. నాగేశ్వర్ రావు, బిజెపి పార్టీ ప్రతినిధి జి. విద్యా సాగర్, సీపీఐ (ఎం) పార్టీ ప్రతినిధి ఎన్. నాగేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి లింగా బోయిన సతీష్, టిడిపి పార్టీ ప్రతినిధి పి.టి.ఆర్. కృష్ణ ప్రసాద్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిహెచ్. స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవ్యవస్థపై అవగాహన అవసరం

**ఖమ్మం లీగల్, ప్రభాతవార్త**

బాలికలు న్యాయ వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలని, తద్వారా హక్కుల పరిరక్షణ సాధ్యమవుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే.వీ.చంద్రశేఖర రావు తెలిపారు. తనికెళ్లలోని తెలంగాణ గురు కుల సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో ఆకాం క్ష ట్రస్టు ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆయన బాలికల సంరక్షణకు ఉన్న చట్టాలు, సెక్షన్లను వివరించారు. ఆయా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, తద్వారా అవసరమైన సమయంలో మేలు జరుగుతుందని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రజిత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాస్, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ ఎం. నవ్య, అధ్యాపకులు కే.పీ.ఐశ్వర్య, కె.రజిని, కె.రజితతో పాటు ఎన్.శ్రీనివాసశర్మ, సీహెచ్.హైమావతి, ప్రతిభారెడ్డి, నాగమణి, లలిత, వంగూరి వెంక టేశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రేవేట్ చిట్ కేసులో 7 సంవత్సరాలు జైలు శిక్ష

**ఖమ్మం లీగల్, ప్రభాతవార్త**

రఘునాథపాలెం మండలం, జికె బంజర్ కు చెందిన బాణోత్ వీరన్న (40)కు ప్రైవేట్ చిట్స్ కేసులో 7 సంవత్స రాల జైలు శిక్ష తో పాటు జరిమాన 1,50,000/రుపాయలను విధిస్తూ ఖమ్మం జిల్లా ప్రదాన న్యాయాధికారి జి. రాజగోపాల్ మంగళవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం 17112017పిర్యాది కె. ఉపేందర్ నిందితుడి దగ్గర ప్రైవేట్ చిట్ ను 30 నెలల కాలనికి నెలకు 10,000/ రూపాయలు చొప్పున 29 నెలలు చెల్లించాడు. ఇతని తో పాటు మరో 139 మంది చిట్ లు కట్టినారు. వాటి బాపతు లోఅందరి చిట్ మొత్తం రూ 86,87,832/ ను చెల్లించినారు. పిర్యాది చిట్ మొత్తం అయిపోవడంతో తిరిగి నిందితుడిని డబ్బులడిగితే రెపు మాపు అని ఇవ్వకుండా తిప్పుతున్నాడని అప్పుడు పిర్యాది ఖమ్మం రఘునాథపాలెం పోలీసులు కు పిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి కోర్టులో ఛార్జిషీట్ ధాఖలు చేసినారు. అట్టి కేసు ను విచారించిన న్యాయమూర్తి మొత్తం సాక్షలను విచారించి నిందితుడి పై నేరం ఋజువు కావడంతో పై విదంగా శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరుపున పి. పి ఏ. శంకర్ వాదించగా, లైజన్ ఆఫీసర్ కె. శ్రీకాంత్, హోంగార్డ్ ఎస్. డి యూసఫ్ సహకరించారు.

## నగర పరిధిలో గృహాల సంఖ్య 80,348



**ఇప్పటివరకు వసూలు అయినవి రూ 24.90 కోట్లు**

**ఇంకా వసూలు కావల్సినవి రూ 8.10 కోట్లు**

**ఖమ్మం కార్పొరేషన్ మార్చి 18 ప్రభాతవార్త**

ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ఆస్తి పన్ను వసూళ్ల సమీక్షలో ఆర్థిక సంవత్సరం ముగింపు దృష్ట్యా వసూళ్లను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆర్ఓ, ఆర్ఐలకు సూచించారు.. లతో మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ సమీక్షలో ముఖ్యంగా కమర్షియల్ బకాయిలపై అధిక దృష్టి పెట్టాలని, 100!! వసూళ్ల పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమైన సూచనలు:1. సీజ్ చర్యలు: అవసరమైన స్థితిలో బకాయిలు ఉన్న ఆస్తులను సీజ్ చేయడానికి వెనుకాడొద్దని అన్నారు. 2. బిల్ కలెక్టర్ల పనితీరు:ప్రతి బిల్ కలెక్టర్ ఉదయం 7 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు తమ తమ డివిజన్లలో కలెక్షన్‌పై కేంద్రీకృతం కావాలి. కమర్షియల్ ఏరియాల్లో రాత్రి పూట కలెక్షన్ నిర్వహించాలి. ఉదయం !! సాయంత్రం నివాస ప్రాంగణాల్లో పన్ను వసూలు చేయాలి, ఉద్యోగస్తులు ఇంట్లో ఉండే సమయాన్ని ఉపయోగించుకోవాలి. 3. వ్యాపారస్తుల నివాస సమాచారం: వ్యాపారస్తులు నివాసం ఉంటున్న ప్రాంతాన్ని కనుగొని సంబంధిత బిల్లింగ్ అధికారులతో సమన్వయం చేసుకుని పన్ను వసూలు చేయాలి. ఏమైనా సమస్యలు వస్తే ఆర్ఓ, ఏఎంసీ లేదా సంబంధిత అధికారులను సంప్రదిం చాలని, సమస్యలను వెంటనే పరిష్కరి ంచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు .5. సెలవులు రద్దు: మార్చి 31 వరకు రెవెన్యూ సిబ్బందికి సెలవులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. ప్రస్తుత వసూళ్ల స్థితి మొత్తం గృహాల సంఖ్య: 80,348మొత్తం డిమాండ్: ..33.02 కోట్లుఇప్పటికే వసూలైన మొత్తం: .. 24.92 కోట్లుఇంకా వసూలు చేయవలసిన మొత్తం: ..8.10 కోట్లుఈ సమీక్ష ద్వారా మిగిలిన వసూళ్లను వేగంగా పూర్తి చేసి ఆర్థిక సంవత్సరం ముగింపు నాటికి లక్ష్యాన్ని సాధించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ తో పాటు ఆర్వో శ్రీనివాస్, ఆర్ఐ లతో పాటు బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్**

## జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ సంబరాలు

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుపై హర్షాతిరేకాలు**

**కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాజిక న్యాయం**

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**




రాష్ట్ర అసెంబ్లీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రవేశపెట్టిన బిల్లును ఆమోదించడంపై సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది. సామాజికపరంగా ఏ ఏ సామాజిక వర్గం ఎంత శాతం ఉందో లెక్కించి అంత శాతం అధికారంలో ఉద్యోగ ఉపాధి రంగాల్లోనూ రిజర్వేషన్లు కల్పించడం ద్వారా నిజమైన అభివృద్ధి జరుగుతుందని రాహుల్ గాంధీ చెప్పిన మాటను కాంగ్రెస్ నేతలు గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ చెప్పిన విధంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం గొప్ప విషయమని జిల్లా కాంగ్రెస్ నాయకులు సాదు రమేష్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, నగర మేయర్ నీరజ, కార్పొరేటర్లు కమర్ తప్పు మురళి రాపర్తి శరత్, మలీదు వెంకటేశ్వర్లు ,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఐఎన్టీసీ నాయకులు కొత్త సీతారాములు సేవాదళ్ నాయకులు గౌస్ తదితరులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లాకు చెందిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇతర మంత్రులకు ఈ సందర్భంగా నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలోముజాహిద్ హుస్సేన్, కార్పొరేటర్లు, చామకూరి వెంకటనారాయణ, మందడపు లక్ష్మి మనోహర్, గజ్జెల్లి వెంకన్న , జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజని కుమార్ పాల్గొన్నారు .కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్,ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు బీసీ రిజర్వేషన్ అమలు చేస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఏ ఐ సీ సీ అగ్రనేత రాహుల్ గాంధి భారత్ జోడో యాత్రలో ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీల పక్షపాతిగా దేశంలో జాతీయస్థాయిలో తొలి అడుగు వేసిందని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు వేజెండ్ల సాయి, క్రాంతి,ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ ఏలూరి రవికుమార్, నగర కాంగ్రెస్ నాయకులు కిలారి అనిల్ కుమార్, దొడ్డా ప్రవీణ్ కుమార్, పర్వత శ్రీనివాస్,బండి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## మాలల ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయండి

**మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చిరంజీవి**

**ఖమ్మం కార్పొరేషన్ మార్చి 18 ప్రభాత వార్త**

అతిథిగా హాజరైన మాల మహా నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో 19 బుధవారం మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి ఆధ్వర్యంలో జరగబోయే మాలల ఆత్మగౌరవ సభకు ఖమ్మం జిల్లా నుండి అధిక సంఖ్యలో మాలలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. మిర్యాలగూడలో జరిగే సమావేశానికి చెన్నూరు ఎమ్మెల్యే వెంకటస్వామి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ముఖ్యఅతిథిలుగా హాజరై ప్రసంగిస్తారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా దళితులను విభజించి పాలించే విధంగా పాలిస్తున్నారని కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం దళితుల మధ్య చిచ్చు పెడుతున్నారని అన్నారు మాలల ఆత్మగౌరవ సభకు ఖమ్మం జిల్లా నుండి అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.

# ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలి

**ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలి**

**-ఇసుక దోపిడికి అధికారుల సహాకారం**

**-పేదలకు ఉచితంగా ఇసుక వచ్చే వరకు ప్రజల పక్షాన పోరాటాలు**

**-పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 18 ః



పినపాక, భద్రాచలం నియోజకవర్గాల్లో ఇసుక అక్రమ రవాణాకు అధికారులు సహాకరిస్తున్నారని, అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల కన్నుసన్నల్లోనే ఇసుక దోపిడి నడుస్తుందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరులో విలేకర్లతో మాట్లాడారు. పినపాక, కరకగూడెం మండలాల్లో పెద్దవాగు, భూర్గంపాడు, గుండాల, పాల్వంచ, ఆళ్లపల్లి మండలాల్లో కిన్నెరసాని నుంచి పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణా నడుస్తుందన్నారు. ఇసుక అక్రమ రవాణాపై అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. కొందరూ అక్రమంగా నడి గోదారిలోనే ఇసుక తవ్వేవేస్తూ అక్రమ రవాణా చేస్తున్నారని ఇంత జరుగుతున్నా పట్టించుకునే నాధుడే లేడన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రం ఇసుకాసురులపై ఉక్కుపాదం అంటూ ప్రకటనలుచేస్తున్నారని అన్నారు. నిజంగా ఒక పక్కా లోకల్ క్యాడర్‌తో అక్రమంగా ఇసుక తరలింపు మరో పక్క నీతికల్లా మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని, సీఎం నీతులు నిజంగా జోకర్ మాటలను తలపిపిస్తున్నాయని ఇందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిగ్గుపడాలన్నారు. స్థానిక ప్రజలకు మాత్రం బాత్రూం కట్టుకునేందుకు కూడా ఇసుక లేదన్నారు. ప్రజా పాలనలో ఇసుక స్థానిక ప్రజలకు అందని ద్రాక్షలా మారిందన్నారు. పినపాక నియోజకవర్గం భూర్గంపాడ్ మండలంలో ఏడు అక్రమ ఇసుక క్వారీలు యధేశ్చగా నడుస్తున్నాయని, రాత్రులు అక్రమంగా ఇసుకను పెద్దఎత్తున తరలిస్తున్నారని అన్నారు. అధికారులు ఇసుక దొంగలకు ఎంతో సపోర్టు చేస్తున్నారని అన్నారు. స్థానిక ప్రజలకు అవసరాలకు ఇసుక ఫ్రీగా ఇవ్వాలన్నారు. నిరుపేదలకు ఉచితంగా ఇసుక వచ్చే వరకు ప్రజల పక్షాన తమ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు ఉంటాయన్నారు. కొంత మంది అధికారులు సామాన్యుల పట్ల దురుసుగా వ్యవహరిస్తూ ఇసుక దొంగల పట్ల ఉదాసీనత ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. ప్రజలను, బీఆర్ఎస్ కార్యకర్తలను ఇబ్బందులపెట్టే అధికారులను రాష్ట్రంలో ఎక్కడ ఉన్నా వదిలిపెట్టమన్నారు. ఇప్పటికైన అధికారులు విర్రవీగకుండా ప్రజలకు న్యాయం చేయాలన్నారు. ప్రజల పక్షాన నిలబడి ఇసుక దొంగలను అడ్డుకుంటామని అన్నారు. పినపాక, భద్రాచలం నియోజకవర్గఆల్లో వాగులు, వంకలు, గోదావరిపై ఎక్కడైన సరే ఇసుక దొంగతనం చేస్తే అడ్డుకుంటా అక్కడ ఎమైన జరిగితే ప్రభుత్వందే బాధ్యత అన్నారు. ఇందిరఇళ్లు, రోడ్లు, భవనాల నిర్మాణాల పేరుతో అక్రమ ఇసుక రవాణాదారులకు లైసెన్స్ ఇస్తున్నారని అన్నారు. ఇసుక దొంగలకు సహాయపడిన అధికారులపై ఉన్నతాధికారులకు చర్యల నిమిత్తం ఫిర్యాదులు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## సీఎం చిత్ర పటానికి క్షీరాబిషేకం

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 18 ః



రాష్ట్ర అసెంబ్లీ బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ బిల్లులకు ఆయోదంతో మంగళవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాబిషేకం నిర్వహించారు. అనంతరం బాణా సంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈకార్యక్రమంలో మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం తరలిస్తున్న ముఠాను పట్టుకోవాలి

**-మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 18 ః




మణుగూరు నుంచి రేషన్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తున్న ముఠాను కఠినంగా శిక్షించాలని మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు అన్నారు, ఆయన మంగళవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కొందరు ముఠాగా ఏర్పడి మణుగూరు నుంచి టన్నుల కొద్ది రేషన్ బియ్యాన్ని లారీల్లో ఇతర ప్రాతాలకు తరలిస్తూ లక్షల్లో అక్రమార్జన చేస్తున్నారని అన్నారు. మణుగూరు నుంచి జరుగుతున్న రేషన్ బియ్యం అక్రమ దందాపై పోలీస్, రెవెన్యూ, పౌరసరఫరాల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పట్టుకోవాలన్నారు. ఈ సమవేశంలో పట్టణ కన్వీనర్ కుంట లక్ష్మణ్, కోకన్వీనర్లు బొలిశెట్టి నవీన్, నూకారాపు రమేష్, వట్టం రాంబాబు, తాల్లపల్లి యాదగిరిగౌడ్, ముద్దంగుల కృష్ణ, అక్కి నర్సింహారావు, ఆవుల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు అమలుచేయాలి

**- బీఆర్ఎస్‌పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఎడ్ల శ్రీనివాస్**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 18 ః



కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల సమయంలో ఆరుగ్యారెంటీలు 420హామీలతో ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిందని, ఇచ్చిన హామీలు అమలుచేయాలని బీఆర్ఎస్‌పార్టీ మణుగూరు మండల మాజీ అధ్యక్షులు ఎడ్ల శ్రీనివాస్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. మోసపూరితమైన మాటలతో ప్రజలచే ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలుచేయడం లేదన్నారు. ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. బీఆర్ఎస్‌పార్టీ పేదలపక్షాన నిలబడి ముమ్మలను నిలదీస్తు ప్రజలకోసం పోరాటాలు చేస్తూనే ఉంటుందని ఆయన తెలిపారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ వేతనాలు అమలు చేయాలి

**-మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై. రాంగోపాల్**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 18 ః



సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ వేతనాలు అమలు చేయాలని మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై. రాంగోపాల్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీలోని ఏఐటీయూసీ కార్యాలయంలో కాంట్రాక్టు కార్మికుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భదత్ర కల్పించాలన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో వేసవి వసతులు కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. పోరాటాల ద్వారానే హక్కులు సాధ్యమవుతాయన్నారు. ఈ సమావేశంలో ఆదేర్ల సురేందర్, శనిగరపు కుమారస్వామి, శరత్, శివ, రాజేందర్, దుర్గారావు, శ్రీను, రామకృష్ణ, సీతారాములు, ఉపేద్ర, ఈశ్వరీ, అలవేలు, శ్రీవాణి, ఇమామి తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలి

**-తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ద పెట్టాలి**

**-మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 18 ః




విద్యార్థులు పట్టుదలతో చదువుకుని అత్యధిక మార్కులు సాధించి సింగరేణి సంస్థకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ సింగరేణి హైస్కూల్ నందు 10వ తరగతి విద్యార్థుల విడ్కోలు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా సింగరేణి పాఠశాలలో ఉన్నత ప్రమాణాలు పాటిస్తుందన్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ విద్యతోపాటు వైజ్ఞానిక, సృజనాత్మకత ప్రతిభ వెలికి తీస్తుందన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణత జీవితానికి గొప్ప మలుపు అన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. పిల్లలు తల్లిదండ్రుల కలలను నిజం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, హెచ్ఎం ఈజీఎస్ స్వరూపారాణి, ఆర్.కళ్యాణి, అనురాధ, కృష్ణబాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిబద్దతో విధులు నిర్వహించాలి

**-మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 18 ః



సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం అదృష్టమని, నిజాయితీ, నిబద్దతో విధులు నిర్వహించాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయం ఆవరణంలో కారుణ్య నియామకాల్లో భాగంగా 10 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేసి మాట్లాడారు. అంకితభావంతో పనిచేస్తూ ఉత్తమ ఉద్యోగులుగా పేరుపొందాలన్నారు. తొలుత కొత్తగా ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్నవారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్. రమేష్, డీజీఎం (ఐఈడీ) కె. వెంకట్‌రావు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై రాంగోపాల్, వి. కృష్ణంరాజు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు సింగు శ్రీనివాస్, వి. రామేశ్వర్‌రావు, చంద్రకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**కొత్తగూడెం, మార్చి 18 – ప్రభాతవార్త:**

అసెంబ్లీలో యస్.సి. వర్గీకరణకు చట్టబద్దత కల్పించి, చట్టంచేసి, మాదిగలకు 9శాతం రిజర్వేషన్, బి.సి.లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పసుపులేటి వీరబాబు, మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు.జోగారావులు పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో మాదిగ జే.ఏ.సి.విద్యార్థి జిల్లా అధ్యక్షులు నరాల రాజేష్ అధ్యక్షతన ముఖ్యమంత్రికి జరిగిన కృతజ్ఞత అభినందన సమావేశంలో వారు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కావాలని గత 11 సంత్సరాల నుంచి మాదిగలను చైతన్య పరిచి,యస్.సి.వర్గీకరణ ఉద్యమాన్ని ఢిల్లీ స్థాయికి చేర్చిన యస్.సి.కార్పొరేషన్ మాజీ చైర్మన్,మాదిగ జే.ఏ.సి.వ్యవస్థాపకులు డా.పిడమర్తి.రవి కృతజ్ఞతలు తెలిపినారు.ఈ యస్.సి.వర్గీకరణ చట్టాన్ని మాదిగ అమరవీరులకు అంకితం చేస్తున్నామని తెలిపినారు.ఇకపై మాదిగ జే.ఏ.సి.రాజకీయ వేదికగా అన్ని వర్గాల పక్షాన గొంతుకై పోరాడుతుందని తెలిపినారు.ఈ సమావేశం లో కాంగ్రెస్ నాయకులు ధరావత్.తిరుపతిరావు,జి.డి.ప్రసాద్,కుమార్,నరేష్,మణి,భూక్యా.రత్న కాంట్రాక్టర్, హత్తిరామ్,ప్రసన్న కుమార్,రాజు,విజయ్ డేవిడ్,శంకర్ తదితరులు పాలుగొని యస్.సి. వర్గీకరణ చట్టం అయ్యినందుకు సంతోషం లో స్వీట్స్ పంచినారు.

## పీఎం శ్రీని రద్దు చేయాలి... ఆ నిధులను ఐసిడిఎస్ కు కేటాయించాలి

**కొత్తగూడెం టౌన్, మార్చి 18 – ప్రభాతవార్త:**



అసెంబ్లీ సమావేశాల్లో పెట్టబోయే బడ్జెట్లో ఐసిడిఎస్ కు నిధులు పెంచాలని, పీఎంశ్రీ ని రద్దు చేయాలని, ఆ నిధులను ఐసీడీఎస్‌కు కేటాయించాలనితెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు 48 గంటల నిరసన చేపట్టారు. ఐ సి డి ఎస్ ను నిర్వీర్యం చేసే పిఎం శ్రేణి మొబైల్ సెంటర్స్ ని జూన్‌లో ప్రవేశపెట్టబోయే నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని వీటిని వ్యతిరేకిస్తూ అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ ప్రభుత్వం కేంద్ర గవర్నమెంట్‌కు లేక పంపించాలని ఐసిడిఎస్ కు సరిపడ నిధులు కేటాయించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎ జె రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని జరుగుతున్న నిరసన దీక్షకు సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మద్దతు తెలియజేస్తూ మాట్లాడారు అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం చేయమని వేలాదిమంది అంగన్వాడీలు రాష్ట్రవ్యాప్తంగా నిరసన దీక్షలు చేస్తావుంటే తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు ఇప్పటికైనా ఈ ప్రభుత్వం స్పందించి మీ న్యాయమైన సమస్యలు పరిష్కరించే అంతవరకు సిపిఎం పార్టీగా మద్దతు తెలియజేస్తూ మీరు చేసే పోరాటంలో కూడా ప్రత్యక్ష భాగస్వామ్యం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్ సహాయ కార్యదర్శి లు కే సత్య శ్రీ వీరన్న గద్దల శ్రీనివాస్ అంగన్వాడి జిల్లా నాయకులు మరియ కళావతి రాధాకుమారి విజయశీల కృష్ణవేణి రాజ్యలక్ష్మి రాధ అచ్చుమ్మ భవాని సూరమ్మ శకుంత సారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షునికి ధన్యవాదాలు

**ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులుగా సీనియర్ నేత బైరెడ్డి ప్రభాకర్ రెడ్డిని నియమించడం హర్షదాయకం, రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ రాంచందర్ నాయక్ ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డికి జిల్లా సమస్యలు తెలిసిన వ్యక్తి గతంలో అధ్యక్ష బాధ్యతలు నిర్వహించినందున పార్టీని బలోపేతం చేయడంలో కృషి చేస్తారనడంలో సందేహం లేదన్నారు. భద్రాద్రి జిల్లా పూర్తిగా గిరిజన జిల్లా, ఈ జిల్లాలో ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అంకెల గారిడితో గద్దెనెక్కి ఓడ దాటిన తరువాత బోడమల్లన్న అన్న చందంగా వ్యవహరిస్తున్న తీరు ప్రజలను మరింత ఇబ్బదులకు గురిచేస్తుందని ఆరోపించారు. ముఖ్యంగా గోదావరి అన్న జలాలతో రోళ్ళపాడులో రిజర్వాయర్ నిర్మించి గిరిజన ప్రాంతాల్లో సస్యశ్యామలం చేస్తామని గత కేసీఆర్ ప్రభుత్వం నుండి ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం వరకు కూడా ఈ ప్రాంతానికి మొండి చేయి చూపించిన తీరును ప్రజలు ఎప్పుడు మర్చిపోరన్నారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అద్వానం చేసి నూతన ఒరవడిలో ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యమించవలసిన అవసరం ఉందని, జిల్లా కార్యకర్తల అందరూ సమాయత్తం కావాల్సిన అవసరం వచ్చిందని తెలిపారు.

## ముఖ్యమంత్రిని కలిసిన గుమ్మడి

**ఇల్లందుటౌన్, మార్చ్ 18, ప్రభాతవార్త:**



ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ఆధ్వర్యంలో ఇల్లందు అఖిలపక్ష నాయకులు మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అసెంబ్లీ ఆవరణలో కలిసి వివిధ సమస్యలను వివరించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ ప్రాంతాలకు అందించాలని కోరారు. అదేవిధంగా ఇల్లందును రెవెన్యూ డివిజన్ గా ప్రకటించి కొమరారం, బోడు గ్రామపంచాయతీలను మండలాలుగా ఏర్పాటు చేయాలని కోరారు. గోదావరి నీటిని ఈ ప్రాంతాలకు తరలించకపోతే భవిష్యత్తులో నీటి సమస్య మరింత తీవ్రమవుతుందని తెలిపారు. స్పందించిన ముఖ్యమంత్రి ఇరిగేషన్ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యేలు, అధికారులు సమావేశమై చర్చించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్, వైరా ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, డాక్టర్. మురళి నాయక్, డాక్టర్ . రామచంద్రు నాయక్, రాందాస్ నాయక్, అఖిలపక్ష నాయకులులు ఉన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## భగత్ సింగ్ పోరాట స్ఫూర్తి యువతకు ఆదర్శం

**- నిరుద్యోగ సమస్యపై, మతోన్మాద పాసిస్ట్ విధానాలకి వ్యతిరేకంగా పోరాడుదాం**

**ఇల్లందు అర్బన్, మార్చి 18, ప్రభాతవార్త:**




భగత్ సింగ్ పోరాట స్ఫూర్తి యువతకు ఆదర్శం నిరుద్యోగ సమస్య పై,మతోన్మాద పాసిస్ట్ విధానాలకి వ్యతిరేకంగా పోరాడుదామని పివైఎల్ ఇల్లందు మండల కార్యదర్శి వి.మోతిలాల్ పేర్కొన్నారు. మంగళవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం భగత్ సింగ్, రాజ గురు, సుఖ దేవ్ ల 94వ వర్థంగ్తిని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో కాగడాల ప్రదర్శనలు, సభలు జరపాలని పిలుపునిచ్చారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించి, నాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా,పరాయి పాలనను ఎదిరిస్తూ నవ యవ్వన ప్రాయం లోనే దేశ స్వాతంత్ర్య, సమానత్వం కోసం నవ్వుతు ఉరికంభం ఎక్కి ఉరితాడును ముద్దాడి తమ అమూల్యమైన ప్రాణాలని తృణా ప్రాయంగా దేశం కోసం అర్పించిన విప్లవకారులు భగత్ సింగ్, రాజగురు, సుఖ దేవ్ లు అని కొనియాడారు. మార్చి 23న కొమరారంలో భగత్ సింగ్ విగ్రహ వద్ద వర్ధంతి సభ, కాగడాల ప్రదర్శన నిర్వహిస్తున్నామని యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. నేడు కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల మధ్య కులమతాల పేరుతో మంటలు రాజేస్తూ దేశాన్ని విఛ్చిన్నం చేసి అశాంతిని నెలకొల్పడానికి కుట్రలు చేస్తుందని, మణిపూర్ ర్నాష్ట్రలో మతం పేరుతో మంటలు పెట్టి రాష్టాన్ని రావణ కాష్టం గా మార్చివేసిందని విమర్శించారు. ఒక సంవత్సర కాలంలో కోటి ఉద్యోగ అవకాశలు కల్పిస్తామని చెప్పి నేడు ఉన్న ఉద్యోగానికి రక్షణ లేకుండా చేసిందని, ఉద్యోగం రాక నిరుద్యోగులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని ఆరోపించారు. నిరుద్యోగుల సమస్యను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయన్నారు. దేశ ప్రగతిలో యువతని భాగస్వామ్యం చేసుకోవలసిన పాలక ప్రభుత్వాలు, నేడు డ్రగ్స్, పబ్స్, గంజాయి, మత్తు పదర్థాలతో యువ శక్తిని నిర్వీర్యం చేస్తున్నాయని ఆరోపించారు. పెట్టుబడి దేశాల ఆధిపత్య పోరాటం లో భాగంగా మూడవ ప్రపంచం యుద్ధం వచ్చే సూచనలు ఉన్నాయని, కొత్తగా ఎన్నికైన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత నిరుద్యోగ యువతని లక్ష్యం చేసుకొని సంకెళ్ల వేసి దేశానికి తీసుకొచ్చి వదిలేస్తుంటే భారత ప్రధాని మోడీ ఎందుకు మోనంగా ఉన్నాడో యువత ఆలోచన చేయాలని కోరారు. భగత్ సింగ్, రాజగురు, సుఖ దేవ్ లు ఇచ్చిన స్ఫూర్తితో పోరాడాలని యువతరానికి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు కుంజా కిషోర్, జోగా క్రిష్ణ, లక్ష్మణ్, మాధవ్, బావుసింగ్, ఇర్ప విజయ్, జోగా రమేష్, ఎట్టి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారపుకట్ట ఉపాధ్యాయులకు సన్మానం

**ఇల్లందు టౌన్, మార్చ్ 18, ప్రభాతవార్త:**



మండలంలో ఉత్తమ పాఠశాలగా ఎంపికైన ఎంపీపీఎస్ ముత్తారపుకట్ట పాఠశాల ఉపాధ్యాయులకు మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మెమెంటో బహుకరించి శాలువాతో సత్కరించారు. మండల స్థాయి బెస్ట్ స్కూల్, కాంప్లెక్స్, అవార్డు గ్రహీతలకు జిల్లా కేంద్రంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర చారి, ఏఎంఓ నాగరాజా శేఖర్, మండల విద్యాధికారి స్వామి, ఇల్లందు జేబీఎస్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు లలిత తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికుడి కుటుంబానికి రూ. 20 లక్షల ఇన్సూరెన్స్ అందజేత

**కొత్తగూడెం టౌన్, మార్చి 18 – ప్రభాతవార్త:**

యస్.బి.ఐ లైఫ్ పాలసీ ద్వారా యాక్స్ డెంట్‌లో చనిపోయిన కాంట్రాక్టు కర్మికునికి ఇరువై లక్షల రూపాయలు ఆర్.యం సత్యనారాయణ బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ప్రజలందరూ కూడా యస్.బి.ఐ లైఫ్ నీ ఆదరించండి మి కుటుంబానికి ఆసరా అవ్వండిఅని పిలుపునిచ్చారు. స్థానిక పోస్టాఫీసు యస్.బి.ఐ బ్రాంచ్‌లో గతంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికుడు వారి పిల్లల కోసం ఐదు సం యస్.బి.ఐ లైఫ్ ప్రీమియం తీసుకొని ఒక సంవత్సర కాలం ప్రీమియం చెల్లించారు. అనుకోకుండా ఒక యాక్సిడెంట్‌లో చనిపోవడం జరిగింది అతనికి ఈ పాలసీ ద్వారా ఇరువై లక్షల రూపాయలు వారి భార్యకు ఆర్.యం సత్యనారాయణ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ బిజినెస్ డెవలప్మెంట్ రమేష్, యస్.బి.ఐ.పి.ఓ.ఏ బ్రాంచ్ మేనేజర్ బి.రవి కుమార్,యస్.బి.ఐ లైఫ్




ఏరియా మేనేజర్ కిషోర్,యస్.బి.ఐ లైఫ్ బి.డి.యం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామాలయంలో హుండీ ఆదాయం లెక్కింపు



**పాల్వంచ టౌన్, మార్చి 18 – ప్రభాతవార్త:**
పాల్వంచ శాస్త్రీరోడ్‌లోని భజన మందిరం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. గత ఏడాది మార్చి 19వ తేదీ నుంచి ఈ ఏడాది 18వ తేదీ వరకు ఏడాది వరకు భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించారు. మొత్తం రూ.70,558తో పాటు ఒక చిన్న వెండి మెట్టే వచ్చింది. ఈ లెక్కింపులో ఆలయ ఈవో రజినికుమారి, ఆలయ ఇన్‌స్పెక్టర్ బేల్‌సింగ్, ఆలయ మాజీ ధర్మకర్త చలువాది ప్రకాష్, లక్ష్మీపతి, ఉపేందర్, మేకల నరసింహారావు, ఆలయ వేద పండితులు వంశీకృష్ణ చార్యులు, ఆలయ సిబ్బంది కాశీ, శివ, భక్తులు పాల్గొన్నారు.

## భారత విప్లవోద్యమ విజయవంతానికి ప్రజాయుద్ధపంధా ప్రతిఘటన పోరాటమే శిరోధార్యం



**పాల్వంచ టౌన్, మార్చి 18 – ప్రభాతవార్త:**
భారత రాజకీయరంగంలో దిశి(లీలి) ఏర్పాటు ఒక చారిత్రక అవసరంగా ముందుకు వచ్చిందని, మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ జన్మదినం రోజునే పురుడోసుకుంని అవునూరి మదు అన్నారు. అర్థవల, అర్ధ భూస్వామ్య దేశంలో దున్నేవానికే భూమి నినాదంతో వ్యవసాయక విప్లవం ఇరుసుగా నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయాలనే అవగాహనను ప్రజలకు అందించింది. బడా భూస్వామ్య, బడా పెట్టుబడిదారీ విధానం, సామ్రాజ్యవాదం ఈ మూడు కలగలిసిన కూటమికి భారత ప్రజలకు ప్రధాన వైరుధ్యం ఉందని స్పష్టపరిచింది. ఈ అవగాహనతోనే విప్లవకారులు సాయుధ పోరాట పంధా ఎంచుకున్నారు. విప్లవోద్యమాన్ని నిర్మించారు. ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో సిపిఎం రివిజనిజంతో తెగతెంపులు చేసుకుని తక్షణ కార్యక్రమాన్ని రూపొందించి వ్యూహాత్మక ప్రాంతాలను,క్యాడర్ని ఎన్నిక చేసుకున్నారు. నక్సల్బరీ,శ్రీకాకుళం నేపథ్యంలో ఆనాటి ఆంధ్రలోని ఖమ్మం జిల్లా పగిడేరులో భూస్వాముల ఇళ్లపై దాడులు చేసి ఆయుధాలు స్వాధీనం చేసుకుని సాయిధ పోరాటం ప్రారంభమైందని ప్రకటించారు. ఇది అతివాద చర్య. దీనిని సరిదిద్దుకుంటూ ఆత్మరక్షణ సాయుధ పోరాటంగా, అనంతరం ప్రతిఘటన పోరాటంగా అభివృద్ధి చేసుకోవడం జరిగింది. ఆచరణలో ప్రజలను ప్రజాయుద్ధపంధా వైపు నిలబెట్టుకోవడంలో గొప్ప కృషి జరిగిందని అన్నారు. అతివాదం పేరుతో చరిత్రని రైతాంగ సాయుధ పోరాటాలని,పోరాట అనుభవాలను పూర్తిగా తిరస్కరిస్తున్నారు. ఏ పంధాలో విజయం సాధించగలమో ముందుగా నిర్ణయించడం శుష్క సైద్ధాంతికవాదం అవుతుందంటూనే భారత విప్లవ పంధా ప్రజాయుద్ధ పంధా కానే కాదని నిర్దందంగా ప్రకటించారు. మాస్ లైన్ వారు పార్లమెంటరిజం వైపు ప్రయాణించడానికి కప్పుకున్న ముసుగిది. దీనిని ప్రజలు పార్టీ శ్రేణులు విప్లవ అభిమానులు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

## భగత్‌సింగ్ జీవిత చరిత్ర పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి

**దమ్మపేట, మార్చి 18 ప్రభాతవార్త:**



భగత్‌సింగ్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలల చేర్చాలని పివైఎల్ జిల్లా కార్యదర్శి కొరసా రామకృష్ణ కోరారు. మంగళవారం దమ్మపేట సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ కార్యాలయంలో భగత్‌సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మానవ చరిత్ర పుటలు తిరగేస్తే చార్వాకులు, స్పార్టకస్ వంటి ఉజ్వలతారలు ఉన్నతమైన ప్రగతిశీల ప్రయోజనాల కోసం ప్రాణాలర్పించారని, ప్రపంచ స్థాయిలో చెగువీరా, ఫైడల్ కాస్ట్రో లాంటి విప్లవ వీరులు అమెరికన్ సామ్రాజ్యవాదుల కంబంధహస్తాల్లో అమరులయ్యారని అన్నారు. అదే కోవలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లు బ్రిటీష్ సామ్రాజ్యవాదుల చేతిలో ఉరితీయబడిన భగత్‌సింగ్ తన సహచరులు కలలుగన్న సార్వభౌమాదికారం, లౌకికవాదం, సోషలిజం కోసం పోరాడుతున్న ఎందరికో గొప్ప స్ఫూర్తినిస్తుందని అన్నారు. దేశాన్ని పట్టిపీడిస్తున్న సామ్రాజ్యవాదానికి , పెట్టుబడిదారి వ్యవస్థకు వ్యతిరేకంగా భారతీయ విద్యార్థి , ప్రజలు భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెమినార్ అనంతరం గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కుంజ అర్జున్, సునన సంతోష్, కాక వెంకటేష్,మహేష్, తిరుపతరావు, రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా స్ట్రక్చర్ సమావేశం

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 18 :**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు మంగళవారం ఐఎన్‌టీయూసీ ప్రాతినిధ్య సంఘంతో స్ట్రక్చర్ సమావేశం నిర్వహించారు. మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ ప్రత్యేకంగా ప్రాతినిధ్య సంఘం ప్రతినిధులతో స్ట్రక్చర్ సమావేశంలో పలు అంశాలపైన సుధీర్ఘంగా చర్చించారు. యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చిన పలు అంశాలకు తగు ప్రాధాన్యతను ఇచ్చి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా విభాగాల అధికారులకు జీఎం దుర్గం రామచందర్ ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏరియా అధికారులు శ్రీనివాసచారి, డి. వెంకటేశ్వర్లు, డి. శ్యాంసుందర్, ఆర్.శ్రీనివాస్, ఎస్. రమేష్, కె. వెంకట్రావు, ఎం. అనురాధ, డాక్టర్ శేషిగిరిరావు, వెంకటరామారావు, మధన్‌నాయక్, బి. వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, మధు సుదన్, శోభన్‌బాబు, కె. శ్రీనివాస్, వి. రామేశ్వరరావు,ఏరియా ఐఎన్‌టీయూసీ ప్రాతినిధ్య సంఘం నాయకులు వి. కృష్ణం రాజు, షాబుద్దీన్, రాములు తదితరులు పాల్గొన్నారు.




## డైలీవేజ్ వర్కర్‌లకు జిల్లా గెజిట్ ప్రకారమే జీతాలు ఇవ్వాలి

**- జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యునికి సిఐటియు ఆధ్వర్యంలో వినతి**

**అశ్వారావుపేట రూరల్, మార్చి 18 ప్రభాతవార్త:**



డైలీవేజ్ వర్కర్‌లకు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారమే జీతాలు ఇవ్వాలని, ఎస్‌టిఓలో బిల్లులు పాస్ చేయించాలని, ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యునికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ వినతిపత్రం అందజేశారు. మంగళవారం మండల పర్యటనలో ఉన్న ఆయనను కలుసుకొని విన్నవించుకున్నారు. ఈమేరకు అర్జున్ మాట్లాడుతూ 25ఏళ్లుగా అమలౌతున్న జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు గెజిట్ రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వం జీవో64 అమలు చేయాలని గిరిజన కార్మికుల పొట్ట కొట్టాలని తీవ్రంగా ప్రయత్నిస్తుందని విమర్శించారు. ఆరు నెలలుగా జీతాలు ఇవ్వకుండా గిరిజన కార్మికులకు ఇబ్బందులకు గురిచేస్తుందని ఈ సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు గిరిజన కార్మికుల వేతనాలు తగ్గిస్తున్నారని సిఐటియు నాయకులు ఎస్టీకమీషన్ సభ్యుని దృష్టికి తీసుకువెళ్ళారు. వెంటనే ఆయన ఐటిడిఎ పిఓ, డిప్యూటి డైరెక్టర్‌లతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా గిరిజన కార్మికుల వేతనాలు తగ్గకుండా చూడాలని, డైలీవేజ్ వర్కర్‌ల సమ్మె పరిష్కారం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ డైలీవేజ్ వర్కర్‌ల యూనియన్ నాయకులు నాగరత్నం, సీత, రాము తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసంకు దరఖాస్తులు స్వీకరణ

**- మండల కాంగ్రెస్ నాయకులు చామర్తి గోపిశాస్త్రి**

**దమ్మపేట, మార్చి 18ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా కనీ వినీ ఎరుగని రీతిలో రూ.6కోట్లతో ఐదలక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశపెట్టడం ఎంతో శుభపరిణామం అని కాంగ్రెస్ మండల నాయకులు చామర్తి గోపిశాస్త్రి పేర్కొన్నారు. ఈ పథకంలోభాగంగా ప్రభుత్వం ఈనెల 17 నుండి ఏప్రిల్ 7వరకూ దరఖాస్తులు స్వీకరించనుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ నిర్ణయంతో గిరిజన, హరిజన, మైనార్టీ, బడుగు, బలహీనవర్గాల యువతీ, యువకులు అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## అధ్వాన్నంగా మారిన రహదారి మార్గం

**కారేపల్లి మార్చి 18 ప్రభాతవార్త :**





సింగరేణి మండల పరిధిలోని మాదారం రొట్టె మాకు రేవు గ్రామాల మధ్య గల 7 కిలోమీటర్ల రహదారి మార్గం అధ్వానంగా మారింది. రహదారి మార్గంపై కంకర లేచిపోవడంతో పాటు లోతైన గుంటలు ఏర్పడడంతో తరచుగా వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. ప్రధానంగా రొట్టెమ్మకిరేవు గ్రామ సమీపంలో రైల్వే గేటు వద్ద మూలమలుపు మార్గం ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ మార్గంలో పూర్తిగా కంకర లేచిపోవడంతో పాటు గుంటలు ఏర్పడి ఎదురుగా వాహనం వస్తే తప్పుకోలేని పరిస్థితి ఏర్పడింది. గతంలో ఈ మార్గం ద్వారా భారీ వాహనాలతో జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఎర్రమరం తోలకాలు జరగడంతో బీటీ రహదారి పగుళ్ల వచ్చి గుంటలు ఏర్పడ్డాయి. ఇటీవల కాలంలో మాదారం కారేపల్లి రహదారి మార్గం మరమ్మత్తుల పనులు జరుగుతుండడంతో ఈ మార్గంలో వాహనాల రాకపోకలతో రద్దీగా మారింది . బీటీ రహదారి మార్గం ఇరువైపులా చెట్లు అలుముకుని ప్రయాణించటానికి వీలు లేని దుస్థితి నెలపొంది ద్విచక్ర వాహనా దారులు తరచుగా ప్రమాదాలకు గురికావలసి వస్తుంది ఇటీవల ఈ రహదారి మార్గంలో ఒకరు మృతి చెందిన విషయం విధితమే రహదారి పరిస్థితిని తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ భాగం రూపా నాగేశ్వరరావు సహకారంతో రహదారి మార్గాన్ని లెవెల్ ట్రాక్టర్ ద్వారా కొంత భాగం శుభ్రం చేశారు. పంచాయతీరాజ్ అధికారులు తక్షణమే తాత్కాలిక మరమ్మత్తులు చేయాల్సిన అవసరం ఉంది .

## ఆశా వర్కర్లకు రూ.18 వేల వేతనం,ఉద్యోగ భద్రత కల్పించాలి

**- ఎమ్మార్వోకు వినతి**



**కారేపల్లి మార్చి 18 ప్రభాతవార్త:**

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18 వేల రూపాయలు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించడంతోపాటు. ప్రమోషన్, పిఎఫ్, ఈఎస్ఐఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సింగరేణి మండల తాసిల్దార్ కు ఆశా వర్కర్లు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు, ఏఎన్ఎం పోస్టుల్లో ప్రమోషన్ సౌకర్యం కల్పించాలి. వెయిటేజ్ మార్కులు వెంటనే నిర్ణయించాలన్నారు.గత 15 రోజుల సమ్మె హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలు, ఫిబ్రవరి 9న జూలై 30న డిశెంబర్ 10న ఆరోగ్య శాఖ కమీషనర్ గారు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని కోరారు గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు చెల్లిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.గత డిశెంబర్ 10న ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఆదివారంపండుగలకు సెలవులు నిర్ణయిస్తూ వెంటనే ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు చెల్లించాలి. ఇస్తున్న పారితోషికాల్లో సగం పెన్షన్ నిర్ణయించాలన్నారుఆశాలకు ప్రతి సంవత్సరం 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు తో పాటు. 6 నెలలు మెడికల్ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఇప్పటివరకు లేని ఆసుపత్రుల్లో వెంటనే ఆశాలకు రెస్టూం ఏర్పాటు చేయాలి. ఇప్పటికే కేటాయించిన ప్రాంతాల్లో ఇతరులకు ప్రవేశం ఉండకూడదని ఆదేశాలు ఇవ్వాలన్నారు. ఆశాలకు పని భారం తగ్గించాలని. పారితోషికం లేని పనులు చేయించకూడదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వై రాధ కళ్యాణి సరస్వతీ లక్ష్మి కుమారి దేవ కరుణ హైమావతి కమిలి మారోని తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించి చట్టబద్ధత కల్పించడం హర్షణీయం

**- పాలాభిషేకం కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్**



**కామేపల్లి, మార్చి 18 ప్రభాతవార్త:**

దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు దాటినప్పటికీ ఏ ప్రభుత్వము బీసీల గురించి పట్టించుకోలేదని, దేశ చరిత్రలో ఎక్కడ ఎప్పుడు లేని విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి చట్టబద్ధత కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, క్యాబినెట్ మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో సోమవారం అసెంబ్లీలో జరిగిన బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదింపజేసిన రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, బీసీ సంఘాల నాయకుల సమక్షంలో పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ దాదాపు మూడు నెలల క్రిందట రాష్ట్ర వ్యాప్తంగా కులగణన కార్యక్రమం చేపట్టి, మేనిఫెస్టిలో ప్రకటించినట్లుగా 56.36 ఉన్న బీసీలకు విద్య ఉద్యోగాలలో, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ ప్రకటించి పూర్తిస్థాయిలో ఆమోదించి ప్రతిపక్ష పార్టీలను అన్నింటినీ ఏకతాటిపైకి తెచ్చి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న రేవంత్ రెడ్డికి బీసీలు రుణపడి ఉంటారని, ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాలను అభివృద్ధి పరచే ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు. ఇదే విధంగా పార్లమెంటులో ప్రతిపక్షాలు చిత్తశుద్ధితో బీసీ బిల్లును ఆమోదించేటట్లుగా కృషి చేయాలని పలికారు.ఈ కార్యక్రమంలో మేకపోతుల మహేష్, శీలం పుల్లయ్య, బత్తుల వీరబాబు, రాయల నాగ శంకర్, తురకబ్బిక్ష, చల్ల వీరన్న, బండి ఉపేందర్, బండి వీరన్న, బొమ్మ గాని వెంకన్న, మామిళ్ల నరసయ్య, మేకల మహేష్ బాబు, మంజుల రామకృష్ణ,డేరంగుల తిరపయ్య,చింతల వెంకయ్య, తదితర బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




### కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ఎమ్మెల్యే సహకారంతో కారేపల్లిలో అభివృద్ధి పనులు

**కారేపల్లి మార్చి 18 ప్రభాతవార్త :**



వైరా శాసనసభ్యులు మాలోతి రామదాసు నాయక్ సహకారంతో మండల కేంద్రమైన కారేపల్లి లో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరై పనులు జరుగుతున్నట్టు మండల ఎస్సీ సెల్ నాయకులు మేదరి వీర ప్రతాప్ టోనీ అన్నారు. కారేపల్లి లో మంగళవారం మాట్లాడుతూఈ సంవత్సర కాలంలో ఎమ్మెల్యే గారి కృషితో గ్రామ పంచాయతీ నందు ఎన్నడూ లేని విధంగా గత పాలకుల చేతిలో అభివృద్ధి పనులకు నోచుకోలేదన్నారు. గ్రామాన్ని అభివృద్ధి చేయాలని కృషితో, పట్టుదలతో ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి కార్యక్రమాలు శ్రీకారం చుట్టినట్టు తెలిపారు.గెలిచిన మూడు నెలలోనే ఒకేసారి 10 సీసీ రోడ్లు (50 లక్షలు) పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.గత 20 సంవత్సరాల నుండి విద్యుత్ సమస్యతో నూతన కరెంటు పోల్స్ లేక కరెంట్ లైన్ కోసం పలు వీధుల్లో ఉన్న సమస్యను తెలుసుకొని ఒకేసారి 70 నూతన కరెంట్ పోల్స్ మంజూరు చేయించినట్లు తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 2 కోట్ల 70 లక్షల వర్క్స్ శాంక్షన్ చేయించి సుమారు 60 సీసీ రోడ్లు మరియు ఎస్సీ స్మశాన వాటిక కోసం 25 లక్షల సీ సీ రోడ్డు మంజూరు చేశారన్నారు. అదేవిధంగాబీసీ కాలనీ లో గత కొన్ని సంవత్సరాలుగా మంచి నీటి సమస్యను తెలుసుకొని అధికారుల తో మాట్లాడి శాశ్వత పరిష్కారం కోసం నూతన పైప్ లైన్ వేయాలని అధికారులను ఆదేశించగా బుధవారం పనులు ప్రారంభమవుతున్నట్టు తెలిపారు.గ్రామ నివాసి గా, గ్రామా అభివృద్దే లక్ష్యంగా.. చేసుకుని ముందుకు వెళ్తు ఎలాంటి సమస్య వచ్చిన ప్రభుత్వ పరంగా స్థానిక నాయకత్వం అంత అండగా ఉంటామని పేర్కొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత



**కారేపల్లి: మార్చి 18 ప్రభాతవార్త :**

సింగరేణి మండలం జడ్పీహెచ్ఎస్ మాణిక్యారం పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 13 మంది విద్యార్థులకు రూప్ల తండా ప్రభుత్వ ఉపాధ్యాయులు నునావత్ వెంకన్న తన సొంత ఖర్చుతో మంగళవారం ప్యాడ్, పెన్ను, పెన్సిల్ మొదలైన పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా పరీక్షలు రాసి ఉత్తీర్ణులై, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేళోత్ కిషన్, ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు రమేష్ , అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ఏ. జ్యోతి, ఉపాధ్యాయులు కేవీ కృష్ణారావు, నరసింహా, నాగేశ్వర్రావు, అప్పారావు , గురుమూర్తి, కేయల్ఎన్ చార్యులు, పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలి

**- అంబేద్కర్ యువసేన జిల్లా అధ్యక్షుడు పగిడిపల్లి సతీష్**

*కామేపల్లి, మార్చి 18 ప్రభాతవార్త :*



యువతి యువకులకు ఆర్థిక సాయం అందించడానికి ఉద్దేశించిన రాజీవ్ యువ వికాస పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని, అర్హతకు తగిన విధంగా ఉపాధి అవకాశాలు కల్పించాలని అంబేద్కర్ యువసేన జిల్లా అధ్యక్షుడు పగిడిపల్లి సతీష్ ప్రభుత్వాన్ని మంగళవారం డిమాండ్ చేశారు.గతంలో లబ్ధి పొందిన, లబ్ధిదారులకు, కాకుండా, కొత్త వారికి అవకాశాలు కల్పించాలని, నైపుణ్యం ఉండి ఉద్యోగం లభించని యువతకు ఈ పథకం కింద ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. అర్హులు నిజమైన నిరుద్యోగులకు మాత్రమే ప్రయోజనం చేకూర్చే విధంగా లబ్ధిదారులను ఎంపిక చేపట్టాలని, ఈ పథకానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలంటే వృత్తి, సర్టిఫికెట్ తో పాటు రేషన్ కార్డు ప్రామాణికంగా పెట్టారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల పాలల్లో ఏ ఒక్కరికి నూతన రేషన్ కార్డు మంజూరు చేయలేదని తెలిపారు.నిరుద్యోగ యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని దరఖాస్తు స్వీకరణలో రేషన్ కార్డు ప్రామాణిక కాలాన్ని తొలగించి, మరేదైనా గుర్తింపును జోడించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మోహన్ రావు ఉపేందర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కొత్త లింగాలలో నిరసన దీక్ష

*కామేపల్లి, మార్చి 18 ప్రభాతవార్త :*



కామేపల్లి మండలం కొత్తలింగాల లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం కూడా నిరసన దీక్ష నిర్వహించారు.అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన ప్రజాపాలన కాదని అది మాదిగల వ్యతిరేక పాలనని అన్నారు. ఆది నుంచి కాంగ్రెస్ వ్యతిరేక ధోరణిని ప్రదర్శిస్తుందని ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని ప్రస్తుత ఉద్యోగ నియమకాల్లో వర్తింపజేయకుండా మాదిగ విద్యార్థి నిరుద్యోగులను మోసం చేస్తుందని, ఉద్యోగ నియమకాల ప్రక్రియలో ఎస్సీ వర్గీకరణ వర్తింప చేయాలని అన్నారు. ప్రస్తుత తెలంగాణ మంత్రి వర్గ విస్తరణలో మాదిగలకు ఇద్దరికి అవకాశం కల్పించాలని నిండు సభలో రేవంత్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు. ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీకి మాదిగలు బుద్ధి చెబుతారని తక్షణమే ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించి ఉద్యోగ నియమకాలకు వర్తింపజేసే విధంగా కాంగ్రెస్ నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు పగిడిపల్లి ప్రభాకర్ మాదిగ, గుండ్ల ఆనందరావు మాదిగ, పగిడిపల్లి కాటయ్య మాదిగ, నాగయ్య మాదిగ, నాగభూషణం మాదిగ, శరత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ధనియాకుల హనుమంతరావును పరామర్శించిన సిపిఐ నాయకులు

*కామేపల్లి, మార్చి 18 ప్రభాతవార్త :*



కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హన్మంతరావు తండ్రి వీరయ్య ఇటీవల మృతి చెందడంతో సీపీఐ జిల్లా నాయకులు పుచ్చకాయల కృష్ణ యాదవ్, పుచ్చకాయల కోటయ్య, బీఆర్ఎస్ యువజన నాయకులు పుచ్చకాయల ఉదయ్ పరామర్శించారు. ఈ సందర్భంగా వీరయ్య చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## సత్తుపల్లిలో కాంగ్రెస్ సంబరాలు

**- అసెంబ్లీలో బీసీలకు బిల్లు ఆమోదం పట్ల టపాసులు కాల్చిన నేతలు**

*సత్తుపల్లి మార్చి 18 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ లో 42 బిసి రిజర్వేషన్ బిల్ ను ప్రవేశపెట్టినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ , ఎస్ టి , బిసి లకు మైనార్టీలకు కార్పొరేషన్ ద్వారా 6 వేలు కోట్ల రూపాయలు నిధులు సహాయం ని " రాజీవ్ యువ వికాసం " ద్వారా యువతకు అందిస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ లా ఆదేశాలు మేరకు సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ, సత్తుపల్లి పట్టణం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి సత్తుపల్లి బస్టాండ్ రింగ్ సెంటర్ వరకు మంగళవారంభారీ ర్యాలీ నిర్వహించి, బాణా సంచా కాలుస్తూ, స్వీట్స్ పంచిపెడుతూ సంబరాలు నిర్వహించిన నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు.ఆనాడు భారత్ జోడో యాత్ర లో బిసి రిజర్వేషన్ 42 ఇస్తాను అని జాతీయ కాంగ్రెస్ నాయకులు శ్రీ రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు మాట నిలబెట్టుకొన్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కు కృతజ్ఞతలు తెలియజేసిన సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు.సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీ లు ప్రవేశ పెట్టటం మాత్రమే కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అనేక నూతన సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న ఉప ముఖ్య మంత్రి శ్రీ బట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి, రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి కి, ఖమ్మం ఎంపీ ఆర్ రఘురాం రెడ్డి కి సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కి కృతజ్ఞతలు తెలియజేసిన నియోజకవర్గం, పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు. కార్యక్రమంలో జాతీయ బిసి సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు దోమ ఆనంద్ బాబు నీరజ చౌదరి తోట సుజలా రాణి మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు గాదే చెన్నారావు చల్లగుండ్ల నరసింహారావు పింగళి శామ్యూల్ కమల్ పాషా దూదిపాల రాంబాబు ఈ కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గం మండలాల , కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

## కామేపల్లి మండల పిఆర్టియు అధ్యక్షులు రాములును పరామర్శించిన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి

*కామేపల్లి, మార్చి 18 ప్రభాత వార్త :*

కామేపల్లి మండల పిఆర్టియు అధ్యక్షులు పి. రాములు ను ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి పరామర్శించారు. రాములు ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అనిత,శ్రీ వర్ష రాజు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు వైవి, ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు మోత్కూరు మధు, గుడిపూడి శ్రీనివాసరావు, రాయల్ నరసింహారావు,కామేపల్లి మండలం ప్రధాన కార్యదర్శి టి.వెంకన్న,రెబ్బ శ్రీనివాసరావు, కట్టా శేఖర్, లింగం సతీష్,గుత్తా శ్రీనివాసరావు, రత్న కుమార్ పాల్గొన్నారు.






## అసెంబ్లీలో తాత, సండ్రపై విరుచుకు పడ్డ ఎమ్మెల్యే

**- కిష్టారం బాధితులను ఆదుకోండి**

*సత్తుపల్లి మార్చి 18 ప్రభాతవార్త :*



సత్తుపల్లి ప్రాంతంలో ఉన్న జలగం వెంగళరావు కిష్టారం ఓపెన్ కాస్ట్ గనుల ద్వారా లభ్యమవుతున్న బొగ్గు రవాణా చేయడానికి ఏర్పాటు చేసిన సైలోబంకర్ మూలంగా దుమ్ము ధూళి సోకి వివిధ రకాల వ్యాధులు సంభవించి మృత్యువాత గురవుతున్నామని 35 రోజులు పాటు బాధితులు నిరాహార దీక్షలు చేసిన పట్టించుకోని ఎమ్మెల్సీ తాత మధు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య లా పై రాష్ట్ర అసెంబ్లీలో మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విరుచుకు పడ్డారు. గత పది ఏళ్ల కాలంలో పరిపాలన చేసిన బి ఆర్ఎస్ ఊరికి 90 మీటర్ల సమీపంలోనే శైలు బాంకరు నిర్మించారని ఆనాడు తాము ఊరు పక్కన వద్దని వ్యతిరేకించినప్పటికీ మా మాటలు వినకుండా నిర్మించారని నేడు దీని ప్రభావం వల్ల అనేక రకాలుగా అంబేద్కర్ కాలనీ బీసీ కాలనీ ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని ఈ తప్పులు చేసిన బి ఆర్ఎస్ పాలకులు నేడు సత్తుపల్లి ప్రాంతం ఆఫ్ఘనిస్థాన్ లా మారిందని శైలు బంకర్ వళ్ళ కిడ్నీలు క్యాన్సరు లాంటి వ్యాధులు వస్తున్నాయని శాసనమండ లి లో ఎమ్మెల్సీ తాత మధు అనడం పట్ల ఎమ్మెల్యే పై విధంగా అసెంబ్లీలో వారిపై మండిపడ్డారు. ప్రజల ప్రాణాలు పోతున్నాయని మాట్లాడిన వారు 35 రోజులు పాటు బంకర్ సమీపంలో నిరాహార దీక్షలు చేపట్టినటువంటి బాధితులని జిల్లాలో ఉన్న ఇద్దరు ఎంపీలు గాని ఎమ్మెల్సీ తాత మధు గాని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కానీ వారి తప్పు లేకపోతే ప్రజల ఆరోగ్యమే ముఖ్యం అనుకుంటే ఎందుకు వచ్చి పరామర్శించలేదు అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. సింగరేణి ప్రభావం వల్ల కృష్టారం అంబేద్కర్ కాలనీ బీసీ కాలనీ ప్రజలు అవస్థలు పడుతున్నారని తొలిసారిగా అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చాను అని మరల రెండోసారి కూడా తమరు ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నానని వారికి తగు న్యాయం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు అసెంబ్లీలో వివరించారు. రైతాంగానికి ఉపయోగపడే సీతారామ ప్రాజెక్టు గత ఐదేళ్లుగా మూల నా పడితే నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జిల్లా మంత్రులు అయిన బట్టి విక్రమార్క తుమ్మల నాగేశ్వరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లా సహకారంతో 15 కోట్ల రూపాయలు మంజూరు చేయించి ఆ ప్రాజెక్టు పనులు కొనసాగిస్తున్నారని పనులు చేసే కాంగ్రెస్ ప్రభుత్వంగా ప్రజలు మెచ్చుకుంటున్నారని ఈ సందర్భంగా సభలో ఆమె అన్నారు. సాగునీటి కాలువల కోసం 758 ఎకరాలు భూమిని రైతుల్ని అడుగుతున్నారని గతంలోఎన్టీఆర్ కెనాల్ గ్రీన్ ఫీల్డ్ కు భూములు ఇచ్చామని ఇప్పుడు 758 ఎకరాల భూమి కోసం 200 కోట్లు ఖర్చు పెట్టే కన్నా ప్రస్తుతం 35 డిస్ట్రిబ్యూటర్స్ చానల్స్ ఉన్నాయని వీటిని రిపేర్ చేస్తే వీటి ద్వారా 38 వేల 700 ఎకరాల భూమికి సాగునీరు అందించవచ్చు అని తద్వారా గవర్నమెంట్ కి 200 కోట్ల రూపాయలు ఆదా చేయగలిగిన వారు అవుతాం అని అసెంబ్లీ దృష్టికి ఎమ్మెల్యే రాగమయి తీసుకొచ్చారు. సై లో బంకర్ వల్ల ఇబ్బంది పడుతున్న కిష్టారం ప్రజల గురించి అసెంబ్లీ లో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందుకు మాట్లాడినందుకు ఎమ్మెల్యేకు కిష్టారం ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాలు

**నేలకొండపల్లి, మార్చి 18 ప్రభాతవార్త:**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు తీవ్రంగా ధ్వజమెత్తారు. మంగళవారం నేలకొండపల్లి లోని కర్నాటి కృష్ణయ్య భవన్ నందు తెలంగాణ రైతు సంఘం మండల కమిటి 3వ మహాసభ ఆసంఘం మండల నాయకుడు కనకబండి సీతారాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిధి కొండపర్తి గోవిందరావు మాట్లాడుతూ నేటి పాలక ప్రభుత్వాలు కార్పోరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రైతుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయని ఆయన ఆంధోళన వ్యక్తం చేసారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. రైతుల భూములను కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టే విధంగా పాలక ప్రభుత్వాలు చట్టాలు చేస్తున్నాయని



ఆయన విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. రాష్ట్ర ప్రభుత్వ రూ.2లక్షల రుణమాఫీని పూర్తి స్దాయిలో అమలు చేయాలని, రైతులు అందరికి రైతు భరోసా, రైతు భోనస్ ఇవ్వాలని, 55ఏళ్ళు నిండిన ప్రతి రైతులకు ఫెన్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం మండల కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటి మండల అధ్యక్షుడుగా కనకబండి సీతారాములు, కార్యదర్శిగా పాల్తియా శ్రీనివాస్‌తో పాటు మరొక 11మందితో కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో



రాష్ట్ర కంట్రోల్ కమీషన్ ఛైర్మన్ మహమ్మద్ మౌలానా, రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిడికంటి వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భానుప్రసాదు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాణోత్ రామకోటి, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వర్లు, కౌన్సిల్ సభ్యులు కుంచం భిక్షం, చిర్ర ప్రసాదు, వల్లాల కష్ణ, పోలంపల్లి నారాయణ, భూక్య రాములు, వెంకటేశ్వరరావు, బాలిన కృష్ణంరాజు, వెంకటేశ్వర్లు, చిలివేరు రేణుబాబు, మేకల పుల్లయ్య, ముత్యాల వెంకటేశ్వర్లు, బాలెబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో ఎక్కడా మంచినీటి సమస్య రావొద్దు

**కూసుమంచి, మార్చి 18 (ప్రభాతవార్త) :**
వేసవిలో మండలంలోని ఏగ్రామంలో తాగునీటి ఎద్దడి రానీయొద్దని నియోజకవర్గ ప్రత్యేకాధికారి రమేష్ అన్నారు. మంగళవారం కూసుమంచి ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం పూర్తిస్థాయిలో వచ్చిన సందర్భంగా గ్రామాలలో ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా పంచాయతీ కార్యదర్శులు ప్రధాన పాత్ర పోషించి నీటి ఎద్దడిని అధిగమించాలని సూచించారు. పైపులైన్ రిపేర్లు, ట్యాంకుల నిర్వహణ, నల్లా కనెక్షన్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని కోరారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు పలు సమస్యలను అధికారుల ముందు ఉంచారు. పంచాయతీలలో నిధుల లేమి సమస్య తాండవిస్తుందని, నిర్వహణ భారంగా మారిందని తెలపడంతో చిన్నాచితక, మీమీ పరిధిలో పరిష్కారమయ్యే సమస్యలు అక్కడిక్కడే పరిష్కరించి నీటి సరఫరా పునరుద్ధరించాలని, ఖర్చుతో కూడుకున్న మేజర్ రిపేర్లు, పైపులైన్ డ్యామేజీ సమస్యలు సంబంధిత అధికారికి తెలియజేసి సాధ్యమైనంత వెంటనే పరిష్కరించి సరఫరా పునరుద్ధరించాలని కోరారు. అనంతరం డీఈ మాట్లాడుతూ మేజర్ సమస్యలు తమకు తెలియపరిస్తే ఏఈ నుంచి అంచనా వేపించి సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం గ్రామాలలో ఎక్కడా నీటి ఎద్దడి రాకుండా



చర్యలు తీసుకోవాలని ఆదేశించిన నేపథ్యంలో అందుకు అణుగుణంగా ప్రతి ఒక్కరు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎంపీవో రాంచదర్ రావు, మిషన్ భగీరథ డీఈ, ఏఈ రంజిత్ రెడ్డి, మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

# శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

. రెండవరోజు కొనసాగిన శిక్ష చేపల పెంపకంలో మెళకువలు తెలియజేసిన శాస్త్రవేత్తలు ములుగు జిల్లానుంచి హాజరైన మత్స్యకారులుకూసుమంచి, మార్చి 18 (ప్రభాతవార్త) : మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు ఆధ్వర్యంలో, మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు సహకారంతో, భారతీయ వ్యవసాయ, పరిశోధన మండలి, న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, ములుగు జిల్లా తెలంగాణ (షెడ్యూల్ ట్రైబ్) మత్స్య కారులకు జరుగుతున్న మత్స్య రంగంపై క్షేత్రస్థాయి సందర్శన అను అంశంపై 3 రోజుల నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం 2వ రోజు మంగళవారం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా నుంచి 10 మంది మత్స్య కారులు హాజరైనారు. ఈరోజు కార్యక్రమంలో మత్స్యకారులు ఖమ్మం జిల్లాలోని మంగళగూడెంలో గల రీ సర్క్యులేటరీ ఆక్వా కల్చర్ (రాస్) లో పెంచతగ్గ వివిధ రకాల చేప జాతుల గురించి, వాటి పెంపకంలో పాటించవలసిన వివిధ రకాల మేళకువలను గురించి క్షేత్రస్థాయిలో మత్స్యకారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మత్స్య శాఖ ఆధ్వర్యంలో వైరాలో గల చేప పిల్లల ఉత్పత్తి



కేంద్రంలో గల ఎకో ఫ్రెండ్లీ ఫిష్ హేచరీ ను క్షేత్రస్థాయిలో సందర్శించి హేచరీలో చేప పిల్లల తయారీ, పాటించవలసిన మెళకువల గురించి అడిగి తెలుసుకున్నారు. చివరిగా విజయ్ కుమార్ కొరమేను ఫిష్ ఫార్మ్స్ హేచరీ, నేరెళ్లపల్లి నల్లగొండ జిల్లాను మత్స్యకారులు క్షేత్రస్థాయిలో సందర్శించి కోరమీను బ్రీడింగు, పెంపకంలో చేపట్టవలసిన మెలకువలను సంబంధించిన రైతును అడిగి సంక్షి ప్తంగా

# సీఎం, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం

**కూసుమంచి, మార్చి 18 (ప్రభాతవార్త) :**
కూసుమంచిల ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన ఆమె మేరకు ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ భారత జోడు యాత్ర సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం దేశంలోనే మొదటిసారిగా కులగనను నిర్వహించి అసెంబ్లీలో 42 శాతానికి పెంచుతూ బీసీ రిజర్వేషన్లు అమలు చేసినందుకు బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో మంగళవారం కూసుమంచి మండలకేంద్రంలో బీసీ నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. బాణాసంచా కాలుస్తూ జై రాహుల్ గాంధీ, జై రేవంత్ రెడ్డి, జై పొంగులేటి జై కాంగ్రెస్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ఎర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, ఏఎంసీ మార్కెట్ డైరెక్టర్లు కంచర్ల సుధీర్ రెడ్డి, బొంగ నాయక్, ఏఎంసి మాజీ చైర్మన్ సెట్ రామ్ నాయక్, మాజీ ఎంపీపీ ముత్తయ్య,



మాజీ సర్పంచులు చెన్నా మోహన్ రావు, బారి వీరభద్రం, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు, చాట్ల పరశురాం, బీసీ నాయకులు అరవ పల్లి జనార్ధన్ గౌడ్, కనతాలా నాగయ్య, భీష్మ చారి, గడ్డం గంగయ్య, బెల్లంకొండ కిరణ్, బెల్లంకొండ వెంకన్న, తంగేళ్ల చంద్రయ్య, గుడిపల్లి రాధాకృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండా శ్రీనివాసరావు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## విద్యార్దులకు టాలీ కోర్స్ కామర్స్ ఎంతో ఉపయోగం



**నేలకొండపల్లి, మార్చి 18 ప్రభాతవార్త:**
విద్యార్దులకు టాలీ కోర్స్ కామర్స్ ఎంతో ఉపయోగపడుతుందని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. మూడు రోజుల పాటు టాస 2 ఆధ్వర్యంలో జరిగే ఈ టాలీ కోర్సు శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం స్దానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభించారు. ఈ కోర్సు పూర్తి చేసిన విద్యార్దులకు సర్టిఫికెట్లను కూడా అందచేయనున్నట్లు ఆమె చెప్పారు. ఈ కోర్సు నేర్చుకోవడం వలన స్దానికంగా ఉపాధి అవకాశాలను పొందవచ్చునని ఆమె చెప్పారు. ఈ అవకాశాన్ని విద్యార్దులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వెంకటేశ్వరరెడ్డి, టాస్ 2 కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు, ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.రమేష్, కామర్స్ విభాగం అధిపతి, డాక్టర్ ఎస్.నారాయణస్వామి, అధ్యాపకులు, విద్యార్దులు పాల్గొన్నారు.

## విద్యార్ది ధనుష్‌ను అభినందించిన పోలీసులు

**నేలకొండపల్లి, మార్చి 18 ప్రభాతవార్త:**



కొత్తకొత్తూరు లోని ఎస్ఎఫ్ఎస్ స్కూల్ నందు 10వ తరగతి చదువుతున్న నేలకొండపల్లి గ్రా మంకు చెందిన విద్యార్ది కోటి ధనుష్‌కు మంగళవారం రోడ్డు ప్రక్కన నోకియా మొబైల్ ఫోన్ దొరికింది. దీంతో సదరు విద్యార్ది ధనుష్ ఆఫోన్‌ను నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. విద్యార్ది ధనుష్‌ను పోలీసులు అభినందించారు. ఫోన్ పోగొట్టుకున్న బాధితులు తోళ్ళ అయోధ్యకు పోలీసులు ఫోన్‌ను అందచేసారు.

## బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ నంబర్ గా గడ్డం

**కూసుమంచి, మార్చి18 (ప్రభాతవార్త) :**
ఆర్ఎస్ ఎస్ నుండి బిజెపి పార్టీలో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన గడ్డం వెంకటేశ్వర్లు వరుసగా రెండవ సారి రాష్ట్ర కౌన్సిల్ నంబర్ గా బాధ్యతలు చేబట్టారు. తొలుత ఖమ్మం జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షుడిగా అనంతరం కూసుమంచి మండల పార్టీ కన్వీనర్ గా తదుపరి పాలేరు నియోజకవర్గ ఓబీసీ ఇంచార్జ్ గా అనంతరం రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యులుగా, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా బాధ్యతలు నిర్వహించారు. కాగా మరల వరసగా తన పనితీరు పై నమ్మకం ఉంచి రెండవ సారి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా పార్టీ బాధ్యతలు మంగళవారం అప్పజెప్పడంతో ఆయన రాష్ట్ర, జిల్లా పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.



# రాబోయే పది రోజుల పాటు ఉపాధి హామీ పనులు అమలు

*-మండలంలో కనీసం 5 ఫామ్ పాండ్లు, -15 రేయిన్ హార్వెస్టింగ్ పిట్ లను నిర్మించాలి*

*-గ్రామాలలో సామాజిక ఇంకుడు గుంతలు, డ్రైయిన్ నిర్మాణానికి చర్యలు*

*-ఉపాధి హామీ పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్*





*ఖమ్మం, మార్చి 18, ప్రభాత వార్త:*
రాబోయే 10 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణతో ఉపాధి హామీ పనులను జిల్లాలో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఉపాధి హామీ పనులపై సంబంధిత అధికారులతో సమీక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పథకం క్రింద కేటాయించిన పనుల లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని అటవీ ప్రాంతాలలో ట్రెంచ్, ఫీల్డ్ చానల్స్, చెరువు కాల్వల పూడిక తీత, మొదలగు పనులను రాబోయే 10 రోజులలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఉపాధి హామీ క్రింద చేపట్టాలని, వీటి ద్వారా మన లక్ష్యాలను పూర్తి చేసుకోవాలని అన్నారు. అటవీ భూములకు బౌండరీ ట్రెంచ్ లు ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి హామీ కూలీలకు పని దొరకడంతో పాటు అటవీ భూముల సంరక్షణ, వివాదాలను తగ్గించేందుకు ఉపయోగపడుతుందని, అటవీ ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో ట్రెంచింగ్ చేసేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అన్నారు. రైతులను భాగస్వామ్యం చేస్తూ వారికి అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని అన్నారు. అటవీ ప్రాంతంలో వాటర్ అబ్జర్వింగ్ మొక్కల పెంపకం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని అన్నారు. వ్యవసాయ శాఖ క్రింద కొత్త పంట కాలువలు, ఫామ్ పాండ్ల ను గుర్తించి ప్రతిపాదనలు అందిస్తే వెంటనే మంజూరు చేసి 24 గంటలలో పనులు ప్రారంభించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. భూగర్భ జలాలు తగ్గిపోతున్న ఖమ్మం రూరల్, కూసుమంచి, నేలకొండపల్లి తిరుమలాయపాలెం, వైరా, ఏన్కూర్, సింగరేణి మండలాలలో 15 చొప్పున రేయిన్ హార్వెస్టింగ్ పిట్ లను ఏర్పాటు చేయాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులతో సంప్రదించి ఆసక్తి గల వారి పొలాల్లో ఫామ్ పాండ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని, మండలానికి కనీసం 5 ఫామ్ పాండ్లు ఏర్పాటు కావాలని అన్నారు. జిల్లాలో హార్టికల్చర్ క్రింద పంటలను పెంచేందుకు కూడా ఉపాధి హామీ పథకం వినియోగించుకోవాలని అన్నారు. ఆయిల్ పామ్ క్రింద ట్రెంచింగ్ ఏర్పాటు మంజూరు చేసిన పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నీటిపారుదల శాఖ క్రింద ఫీల్డ్ చానల్స్, నీటి కాల్వలను శుభ్రం చేయాలని అన్నారు. ప్రతి మండలంలో రెవెన్యూ శాఖకు సంబంధించిన 20 స్థలాలు, హార్టికల్చర్ పరిధిలో 20 స్థలాలు , వ్యవసాయ శాఖ తరపున రెయిన్ హార్వెస్టింగ్ పిట్లను నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. మనం నేడు చేపట్టే కార్యాచరణ ద్వారా భవిష్యత్తులో భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. జిల్లాలో నిధులు అందుబాటులో ఉన్న గ్రామ పంచాయతీలలో అవసరమైన సామాజిక ఇంకుడు గుంతలు, డ్రైయిన్ నిర్మాణ పనులను గుర్తించాలని, వీటిని వెంటనే మంజూరు చేసి మూడు రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో కనీసం 40 గ్రామాలలో ఈ పనులు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలంలో అత్యధికంగా డెంగ్యూ కేసులు గతంలో నమోదయ్యాయని, రాబోయే కాలంలో ఇవి పునరావృతం కాకుండా ఎక్కడ నీటి నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డిఓ సన్యాసయ్య, వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, పంచాయతీ రాజ్ ఈఈ వెంకట్ రెడ్డి, డిఎల్పీఓ రాంబాబు, ఎంపీడీఓ లు, అటవీ, ఉద్యానవన శాఖ అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం



*తల్లాడ, మార్చి 18, ప్రభాతవార్త*
ప్రజల దాహార్తి తీర్చడం కోసం చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అని తహశీల్దార్ వి. సురేష్‌కుమార్, ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు కొనియాడారు. మంగళవారం తల్లాడ గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం తహశీల్దార్, ఎంపిడిఓ, కార్యదర్శి ఎన్‌యుఎంవి కృష్ణారావు, గిర్దావర్ ఎం. భాస్కర్‌లు త్రాగునీటిని సేవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండుతున్న ఎండలకు రోడ్ల వెంట తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడకుండా మార్చి నెలలోనే పంచాయితీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అని, చలి వేంద్రాలను ఏర్పాటు చేయడం కోసం స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలని కోరారు. ప్రధాన రోడ్ ప్రక్కనే చలివేంద్రం ఏర్పాటు చేసిన పంచాయితీ సిబ్బంది ప్రతిరోజు ఒకరిని చలివేంద్రంలో ఉండేలా కార్యదర్శి చొరవ చూపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.



## కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



*తల్లాడ, మార్చి 18, ప్రభాతవార్త*
తల్లాడ రింగ్ రోడ్ సెంటర్‌లో ఎస్సీ వర్గీకరణ సాధించుకున్న నేపథ్యంలో ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణమాదిగ చిత్రపటానికి ఎంఆర్‌పిఎస్ జాతీయ కోర్ కమిటి సభ్యులు ఏపూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ముప్పై సంవత్సరాలుగా మందా కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగల సంక్షేమం కోసం ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేశారని, సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా మాదిగ దండోరా సత్తా చాటిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దారెల్లి వెంకటేశ్వర్లు మాదిగ, ఎక్కిరాల నాగేశ్వరరావు మాదిగ, నాగరాజు మాదిగ, కాంపాటి జమలయ్య మాదిగ, మాగంటి శ్రీను మాదిగ, ఎంటివి రిపోర్టర్ రవి మాదిగ, ఎక్కిరాల ఆదాం మాదిగ, సంఘసాని శ్రీను మాదిగ, నాగేశ్వరరావు మాదిగ, బిజేపి నాయకులు గాదె కృష్ణారావు, తమ్మిశెట్టి కృష్ణ, చల్లా నరేష్, పెరిక కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కమాన్ బజార్ మధ్య గేట్ ప్రాంతంలో అండర్ బ్రిడ్జి నిర్మించాలి

### త్రీటౌన్ పరిరక్షణ కమిటీ ర్యాలీ

### రైల్వే చీఫ్ ఇంజనీర్ కు వినతి

*ఖమ్మం మార్చి 18, ప్రభాత వార్త:*
ఖమ్మం నడి బొడ్డున కమాన్ బజార్, గాంధీచౌక్ మధ్యలో ఉన్న రైల్వే మధ్య గేట్ ప్రాంతంలో ఆర్ఓబి, ఆర్‌యుబిని నిర్మించాలని త్రి టౌన్ పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఆర్జేసీ క్రిష్ణ, అధ్యక్షులు సన్నే ఉదయ్ ప్రతాప్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. తొలుత గాంధీచౌక్ లోని బడ్జెట్ హోటల్ నుండి వివిధ రాజకీయ, వర్తక, వాణిజ్య ప్రముఖులు ర్యాలీగా వెళ్ళి మధ్య గేటు ప్రాంతంలో రైల్వే మూడో నిర్మాణ పనులు పరిశీలిస్తున్న చీఫ్ ఇంజనీర్ రామారావుని కలిసి అక్కడి సమస్యను వివరించి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా




కన్వీనర్ ఆర్జేసీ కృష్ణ మాట్లాడుతూ ఖమ్మం 1టౌన్ కమాన్ బజార్, కాస్పబజార్ నుండి త్రి టౌన్ ప్రాంతానికి అనుసంధానంగా ఉన్న రైల్వే మధ్యగేట్ ద్వారా రోజుకు వేల మంది ప్రయాణిస్తుంటారని అలాంటి ప్రాంతంలో బ్రిడ్జిని నిర్మించాల్సి ఉండగా ఉన్న రైల్వే గేట్‌ను కూడా మూసి వేస్తారన్న ఆరోపణలు ఉన్నాయని అన్నారు.. సన్నే ఉదయ్ ప్రతాప్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా మధ్య గేటుకు రెంపు వైపుల వ్యాపార సముదాయల ఉండటం వాటిపై వేలాది



మంది ఆధారపడి జీవిస్తున్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం, రైల్వే అధికారులు స్పందించి మధ్య గేటు ప్రాంతంలో ఇక్కడ బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎర్రా శ్రీకాంత్, సీపీఐ త్రి టౌన్ కార్యదర్శి నూనె శశిధర్ , ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు, బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నేతలు, సిపిఎం, సీపీఐ, బీజేపీ, టీడీపీ పార్టీల నేతలు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ నేతలు పాల్గొన్నారు.

# పాలేరు పాత కాలువకు వారబందీ చేసే అధికారం లేదు

### వారబందీ విషయంలో మాట తప్పిన ప్రజాప్రతినిధులు అధికారులు.

*కూసుమంచి, మార్చి 18 (ప్రభాతవార్త) :*
పాలేరు రిజర్వాయర్ కింద ఫస్ట్ ఫెజ్ లో ఉన్న పాత కాలువకు వారబందీ ఇవ్వటం సరియైనది కాదని సిపిఎం పార్టీ, తెలంగాణ రైతు సంఘం అనేకసార్లు రైతాం గంతో కలిసి ప్రజా ప్రతినిధులకు, అధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. అధికారులు ప్రజా ప్రతినిధులు కూడా పాత కాలువకు వారబందీ ఉండదని హామీ ఇచ్చారు. అలాగే మండల స్థాయిలో జరిగే సమీక్ష సమావేశంలో ఇదే విషయం పత్రికల్లో స్టేట్మెంట్లు కూడా వచ్చాయి. కానీ వాస్తవ పరిస్థితి అందుకు విరుద్ధంగా 14వ తారీఖున పాత కాలువకునీరు బంద్ చేయడాన్ని కూసుమంచి సిపిఎం పార్టీ, తెలంగాణ రైతు సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని మండల పార్టీ కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ అన్నారు. పాలేరు పాతకాలవకు నీరు బంద్ చేసే హక్కు ఎవరికీ లేదని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా రైతాంగం చేసిన విజ్ఞప్తుల్ని హక్కులని కాలరాస్తూ అధికారులు తీసుకునే నిర్ణయం సరి అయింది కాదు. పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి పొంగు



లేటి శ్రీనివాస్ రెడ్డి చొరవ తీసుకొని రైతుల హక్కులను కాపాడాలని వారబందీ లేకుండా అధికారులను ఆదేశించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, తెలంగాణ రైతు సంఘం మండల కార్య దర్శి బిక్కసాని గంగాధర్, రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మత్రావు, ఎడవెల్లి రమణారెడ్డి డిమాండ్ చేశారు. పాతకాలం నీరు విడుదల చేయని పక్షంలో గత సంవత్సరం మాదిరిగా రైతుల పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతారు. అటువంటి పరిస్థితి రాకుండా ముందే పాలేరు పాత కాలువ రైతాంగంతో వారి పంటలు ఎండిపోకుండా వాళ్ళ హక్కులు కాపాడే విధంగా ఉద్యమాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు.